RNI : TGMUL/25/A1386

# తొలి అక్షరం

మా అక్షరమే - మీ అయుధంగా...

చైర్మన్& చీఫ్ ఎడిటర్ పస్తం సైదులు

www.tholiaksharam.com

ఎడిటర్: పి.సైదులు, సంపుటి : 03 సంచిక - 274 పేజీలు - 08 శనివారం 29 ఆగస్టు 2026

## తొలి పలుకు

అతి తక్కువ కాలంలో అన్ని వర్గాల్లో విశేష ఆదరణ పొందుతున్న తొలి అక్షరం దినపత్రిక నిష్పక్షపాత విశ్వసనీత సమాచారంతో డిజిటల్ రంగంలో అగ్రస్థానంలోకి అడుగుపెడుతున్న తరుణంలో పాఠక మహాశయుల ఆదరాభిమానం మన్నల్ని పొందుతూ దూసుకుపోతున్న తొలి అక్షరం తెలుగు దినపత్రిక సూర్యోదయంతో పాటే పాఠకుల ముందుకు వస్తూ రాష్ట్రస్థాయిలో దేశస్థాయిలో ప్రపంచ స్థాయిలోని సమాజంలోని అన్ని రంగాల్లోని సంబంధిత అంశాలపై సమాచార వ్యాప్తిలో ముందుంటుంది. ఎప్పటికప్పుడు సమాచారాన్ని ముందు ఉంచడంలో తొలి అక్షరం దినపత్రిక అనేక మంది పాఠకుల ఆధార అభిమానాలు పొందుతుండడం విశేషంగా భావిస్తూ.. ఇదేవిధంగా పాఠకులు ఆదరాభిమానాలు ఇలాగే కొనసాగాలని ఆశిస్తూ....

- పి.సైదులు ఎడిటర్ తొలి అక్షరం దినపత్రిక

## ముఖ్యమంత్రికి రాఖీలు కట్టిన

# మహిళా మంత్రులు

**వివాదాల తరవాత తొలిసారి సిఎం ఇంటికి కొండా సురేఖ**

**సిఎంకు ఆడబిడ్డల ఆశీర్వాదాలు ఉండాలని వ్యాఖ్య**

**సిఎంకు రాఖీలు కట్టిన బ్రహ్మకుమారీలు, మహిళా కానిస్టేబుల్స్**







**తొలి అక్షరం/హైదరాబాద్,ఆగస్టు28:** రక్షా బంధన్ సందర్భంగా అపూర్వ సన్నివేశం ఆవిష్కృతం అయ్యింది.మంత్రులు కొండా సురేఖ, సీతక్కలు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నివాసానికి వెళ్లి రేవంత్‌కు రాఖీ కట్టారు. సిఎం కుటుంబ సభ్యులు సమక్షంలో వీరిద్దరు రాఖీలు కట్టి స్వీట్లు తినిపించారు. పరకాల వివాదం తర్వాత కొండా సురేఖ.. సీఎం నివాసానికి వెళ్లడం ఇదే తొలిసారి. సీఎంతో భేటీ అనంతరం కొండా సురేఖ మీడియాతో మాట్లాడకుండానే అక్కడి నుంచి వెళ్లి పోయారు. సీఎం రేవంత్‌రెడ్డికి బంగారు రాఖీ కట్టిన తర్వాత.. ఆమె నివాసంలో కొండా సురేఖ మీడియాతో మాట్లాడారు. సీఎం రేవంత్‌రెడ్డికి మూడోసారి రాఖీ కట్టా. నేను అందరికీ సోదరినే. పండుగ వాతావరణంలో ఎలాంటి రాజకీయ వ్యాఖ్యలు చేయను. ముఖ్యమంత్రికి మహిళల అండ ఎప్పుడూ ఉంటుంది. రాష్ట్రాన్ని అభివృద్ధి చేసే శక్తి ఆయనకు ఇవ్వాలని దేవుడిని కోరుకున్నా. ఆడబిడ్డల ఆశీర్వాదాలు సీఎంకు ఎప్పుడూ ఉండాలని కోరుకున్నానని తెలిపారు. ఇటీవల.. ములుగు, పరకాలలో జరిగిన కార్యక్రమంలో సీఎం పాల్గొన్నారు. అయితే మిగతా2లో...

## అర్హులందరికీ ఇళ్లు కేటాయిస్తాం

**- లక్కీడ్రా కార్యక్రమంలో మంత్రి పొంగులేటి**



**తొలి అక్షరం/హైదరాబాద్,ఆగస్టు28:** క్యూర్ పరిధిలోని ఇందిరమ్మ ఇళ్లలో ప్లాట్లను లాటరీ ద్వారా లబ్దిదారులకు కేటాయిస్తున్నారు. మొదటి దఫాలో 7,350 ఇందిరమ్మ ఇళ్లను అర్హు లకు అందించనున్న ప్రభుత్వం కుత్బుల్లా పూర్, కంటోన్మెంట్, రాజేంద్రనగర్, నాంపల్లి నియోజకవర్గాల్లో లక్కీ డ్రా నిర్వహించింది. శుక్రవారం నాంపల్లి నియోజకవర్గంలోని మిగతా2లో...

## గవర్నర్‌ను పరామర్శించిన భట్టి

**- ఆరోగ్యంపై ఆరా తీసిన సిఎస్ సంజయ్ జాజు**



**తొలి అక్షరం/హైదరాబాద్,ఆగస్టు28:** తెలంగాణ గవర్నర్ శివ ప్రతాప్ శుక్లాను లోక్ భవన్‌లో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క పరామర్శించారు. గుండె సంబంధిత సమస్యతో అనారోగ్యానికి గురై ఆస్పత్రిలో చికిత్స పొందిన మిగతా2లో...

## 2047 నాటికి 50 శాతం

# పచ్చదనమే లక్ష్యం

**- ఏపీ గ్రీన్ కార్యనిర్వాహక కమిటీ చైర్మన్‌గా నాగబాబు బాధ్యతల స్వీకరణ**

- పర్యావరణ పరిరక్షణలో ప్రజలనూ భాగస్వాములను చేస్తాం
- మొక్కలు నాటడమే కాదు.. వాటి మనుగడకూ ప్రత్యేక దృష్టి
- అన్ని శాఖలనీ సమన్వయం చేసుకొని లక్ష్యాలను సాధిస్తాం




**తొలి అక్షరం/హైదరాబాద్,ఆగస్టు28:** ఏపీ గ్రీన్ ఎగ్జిక్యూటివ్ కమిటీ ఛైర్మన్ గా నాగబాబు బాధ్యతలు స్వీకరణ అనంతరం మీడియాతో మాట్లాడుతూ.. రాష్ట్రంలో ప్రస్తుతం ఉన్న అటవీ, వృక్ష సంపదను విస్తరించి 2047 నాటికి మొత్తం భౌగోళిక విస్తీర్ణంలో పచ్చదనాన్ని 50 శాతానికి పెంచడమే లక్ష్యంగా బాధ్యతలు నిర్వర్తిస్తానని తెలిపారు. పర్యావరణ పరిరక్షణను కేవలం ప్రభుత్వ కార్యక్రమంగా కాకుండా ప్రజలందరూ భాగస్వామ్యమయ్యే మహోద్యమంగా తీర్చిదిద్దేం దుకు కృషి చేస్తామని పేర్కొన్నారు. “ఏపీ గ్రీన్ ఎగ్జిక్యూటివ్ కమిటీ ఛైర్మన్ గా బాధ్యతలు స్వీకరించడం ఎంతో గౌరవంగా, బాధ్యతగా భావిస్తున్నాను. తనపై నమ్మకం మిగతా2లో...

## పొంచి ఉన్న మరో వరద ముప్పు

**- నేపాల్‌లో 547కు చేరిన మృతులు**



2లో



## సెప్టెంబర్ 2 నుంచి బీఆర్ఎస్ పోరుబాట

**వారం రోజుల పాటు కాంగ్రెస్ మోసంపై ప్రచారం**

**పార్టీ శ్రేణులకు కేటీఆర్ పిలుపు**

**తొలి అక్షరం/హైదరాబాద్,ఆగస్టు28:** కాంగ్రెస్ పార్టీ వెయ్యి రోజుల అసమర్థ పాలనపై సెప్టెంబర్ 2నుంచి వారం రోజుల పాటు బీఆర్ఎస్ చేపట్టిన పోరుబాటను విజయవంతం చేయాలని ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపునిచ్చారు. ఈ మేరకు శుక్రవారం హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్ నుంచి పార్టీ సీనియర్ నేతలు, ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులతో టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు. సెప్టెంబర్ 2న ఆరు గ్యారెంటీల వైఫల్యంపై నియోజకవర్గ మిగతా2లో...

## బంగారం మైనింగ్‌లో హట్టి- సింగరేణి

# జతకట్టాలి

- భవిష్యత్తు ప్రాజెక్టుల్లో కలిసి పనిచేయాలి
- సింగరేణి అధికారులకు భట్టి విక్రమార్క దిశా నిర్ధేశం
- హట్టి, యుటీ బంగారు గనులలో భట్టి విస్తృత పర్యటన




**తొలి అక్షరం/హైదరాబాద్,ఆగస్టు28:** బంగారం మైనింగ్‌లో విశేష అనుభవమున్న కర్ణాటక ప్రభుత్వ సంస్థ హట్టి గోల్డ్ మైన్స్‌తో సింగరేణి కలిసి పనిచేసేలా జాయింట్ వెంచర్ అవకాశాలను పరిశీలించాలని తెలంగాణ ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు అధికారులను ఆదేశించారు. రెండు ప్రభుత్వ రంగ సంస్థల సాంకేతిక సామర్థ్యం, అనుభవాన్ని సమన్వయం చేస్తే దేశీయ బంగారం ఉత్పత్తిలో మెరుగైన ఫలితాలు సాధించవచ్చని పేర్కొన్నారు. కర్ణాటక గోల్డ్ మైన్స్ ప్రాంతంలో రెండో రోజు పర్యటనలో భాగంగా శుక్రవారం రాయచూర్ జిల్లాలోని హట్టి, యూటి బంగారు గనులను ఉప ముఖ్యమంత్రి సందర్శించారు. బంగారు ఖనిజం తవ్వకం నుంచి శుద్ధ బంగారం తయారీ వరకు చేపడుతున్న పక్రియలను క్షుణ్ణంగా పరిశీలించారు. మిగతా2లో...

## పెనం మీది నుంచి పొయ్యిలో

# పడ్డట్లు అయ్యింది

**కాంగ్రెస్‌ను నమ్మి ఓటేసినందుకు ప్రజల్లో బాధ**

**రేషన్ కార్డులపై మోడీ ఫోటో ఎందుకు వేయరు**

**సిఎస్ సంజయ్ జాజుతో పలు అంశాలపై చర్చించిన ఈటెల**



**తొలి అక్షరం/హైదరాబాద్,ఆగస్టు28:** తెలంగాణ ప్రజల పరిస్థితి పెనం మీది నుంచి పొయ్యిలో పడ్డట్లుగా తయారయ్యిందని మల్కాజ్‌గిరి బిజెపి ఎంపీ ఈటల రాజేందర్ అన్నారు. కెసిఆర్‌ను కాదని ప్రజలు కాంగ్రెస్ పార్టీని గెలిపిస్తే అంతకు మించి అన్నట్లుగా అవినీతి పాలన సాగుతోందని మండిపడ్డారు. తెలంగాణలో కేసీఆర్ పాలన లాగానే.. రేవంత్ రెడ్డి పాలన కూడా తయారయ్యిందని ఈటల రాజేందర్ విమర్శిం చారు. రేవంత్ రెడ్డి పాలనతో పెనం మీద నుంచి పొయ్యిలో పడ్డామని రాష్ట్ర ప్రజలు భావిస్తున్నారని మిగతా2లో...

## పోలీసింగ్‌లో వృత్తి నైపుణ్య

# ప్రమాణాలు తప్పనిసరి

**నేరం వెనుక కారణాలు, నేరస్థుల విధానంపై ఆరా తీయాలి**

**నేర నియంత్రణలో సాంకేతికతకు ప్రథమ ప్రాధాన్యం ఇవ్వాలి**

**తెలంగాణ డీజీపీ సీవీ ఆనంద్ ఆదేశం**




**తొలి అక్షరం/హైదరాబాద్,ఆగస్టు28:** నేరాల దర్యాప్తు, పోలీసింగ్‌లో వృత్తి నైపుణ్య ప్రమాణాలను తప్పనిసరిగా పాటించాలని సంబంధిత అధికారులను తెలంగాణ డీజీపీ సీవీ ఆనంద్ ఆదేశించారు. నేరాల సమీక్షను కేవలం గణాంకాలకే పరిమితం చేయకుండా.. ప్రతి నేరం వెనుక కారణాలు, నేరస్థుల విధానం, దర్యాప్తు తీరు, ఆయా కేసుల పరిష్కారాన్ని సమగ్రంగా విశ్లేషించాలని సూచించారు. అన్ని యూనిట్ల పోలీసు ఉన్నతాధికారులతో శుక్రవారం డీజీపీ కార్యాలయంలో అర్ధవార్షిక నేర సమీక్షా సమావేశం నిర్వహించారు. అన్ని యూనిట్ల పోలీసు అధికారులకు పలు కీలక అంశాలపై డీజీపీ దిశా నిర్దేశం చేశారు. సాంకేతికతను నేర నియంత్రణకు సాధనంగా వినియోగించాలని డీజీపీ సూచించారు. సైబర్, ఆర్థిక నేరాలు తగ్గాయని మిగతా2లో...

# 2047 నాటికి 50 శాతం పచ్చదనమే లక్ష్యం

(మొదటి పేజీ తరువాయి)

ఉంచి ఈ కీలక బాధ్యతలను అప్పగించిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు కి, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కి కృతజ్ఞతలు. ఏపీ గ్రీన్ సొసైటీ నిర్దేశించుకున్న లక్ష్యాలను సమర్థవంతంగా సాధించేందుకు పూర్తి చిత్తశుద్ధితో కృషి చేస్తాను. రాష్ట్రంలో పచ్చదనం పెంపు, అటవీ విస్తీర్ణం అభివృద్ధి, పర్యావరణ పరిరక్షణ లక్ష్యాల సాధనకు ఏపీ గ్రీన్ ద్వారా కృషి చేస్తాను. పచ్చదనాన్ని 50 శాతానికి పెంచడమే లక్ష్యం ప్రస్తుతం రాష్ట్రంలో అటవీ విస్తీర్ణం 22.96 శాతంగా ఉంది. రాబోయే 2047 నాటికి రాష్ట్ర భౌగోళిక విస్తీర్ణంలో అటవీ, వృక్ష సంపదను కలిపి పచ్చదనాన్ని 50 శాతానికి పెంచడమే మా ప్రధాన లక్ష్యం. ఇది కేవలం గణాంకాల కోసం పెట్టుకున్న లక్ష్యం కాదు. భావి తరాలకు స్వచ్ఛమైన గాలి, ఆరోగ్యకరమైన పర్యావరణం, మెరుగైన జీవన ప్రమాణాలు అందించాలనే సంకల్పంతో ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని చేపట్టింది. వాతావరణ మార్పులు ప్రపంచానికి సవాలుగా మారుతున్న ఈ సమయంలో పర్యావరణ పరిరక్షణ అనేది మనందరి బాధ్యత. అందుకే ఏపీ-గ్రీన్ కార్యక్రమాన్ని కేవలం అడవులకే పరిమితం చేయకుండా, రాష్ట్రంలోని ప్రతి అనుకూలమైన ప్రాంతంలో పచ్చదనాన్ని పెంచేలా కార్యాచరణ చేపడుతున్నాము. వ్యవసాయ భూములు, గ్రామాలు, పట్టణ ప్రాంతాలు, ప్రధాన రహదారుల ఇరువైపులా, కాలువ గట్లు, ప్రభుత్వ, ప్రైవేటు సంస్థల ప్రాంగణాలు, పరిశ్రమల పరిసరాలు, అనుకూలమైన బంజరు భూములు ఎక్కడ అవకాశం ఉంటే అక్కడ పచ్చదనాన్ని పెంపొందించేందుకు కృషి చేస్తాం. పెద్ద ఎత్తున మొక్కల పెంపకం, తోటల అభివృద్ధిని ప్రోత్సహిస్తాం. ఈ బృహత్తర లక్ష్యం విజయం కావాలంటే ఒక్క శాఖతో సాధ్యమయ్యేది కాదు. వ్యవసాయం, ఉద్యానవనం, పంచాయతీరాజ్, విద్య, పరిశ్రమలు, రెవెన్యూ, జలవనరులు, రవాణా, అటవీ శాఖలతోపాటు అన్ని సంబంధిత ప్రభుత్వ విభాగాలను సమన్వయం చేసుకుంటూ ముందుకు సాగుతాం. ఏపీ గ్రీన్ కార్యక్రమాన్ని కేవలం ప్రభుత్వ కార్యక్రమంగా మాత్రమే ఉండకూడదు. రైతులు, స్వచ్ఛంద సంస్థలు, కార్పొరేట్ సామాజిక బాధ్యత సంస్థలు, విద్యార్థులు, యువత, పారిశ్రామికవేత్తలు, ప్రతి పౌరుడిని ఈ కార్యక్రమంలో భాగస్వాములను చేయాలనుకుంటున్నాం. ఏపీ-గ్రీన్‌ను ఒక ప్రభుత్వ పథకంగా కాకుండా, ప్రజలందరూ భాగస్వామ్యమయ్యే గొప్ప ప్రజా ఉద్యమంగా తీర్చిదిద్దడమే మా లక్ష్యం. మొక్కలు నాటడం మాత్రమే మా లక్ష్యం కాదు. నాటిన మొక్కలను బతికించడం, వాటిని సంరక్షించడం, అవి ఆరోగ్యంగా ఎదిగేలా చూడటమే అసలైన బాధ్యత. నాటిన ప్రతి మొక్క మనుగడపై ప్రత్యేక దృష్టి సారిస్తాం. వాటి సంరక్షణ, నిర్వహణ కోసం ప్రత్యేక నిఘా వ్యవస్థను ఏర్పాటు చేస్తాం" అన్నారు.

# బంగారం మైనింగ్‌లో హట్టి- సింగరేణి జతకట్టాలి

(మొదటి పేజీ తరువాయి)

హట్టి గోల్డ్ మైన్స్‌కు బంగారం అన్వేషణ, తవ్వకం, ప్రాసెసింగ్, శుద్ధిలో అపార అనుభవం ఉందని ఉప ముఖ్యమంత్రి తెలిపారు. బొగ్గు, ఇతర ఖనిజాల అన్వేషణ, తవ్వకాల్లో సింగరేణికి ఉన్న సాంకేతిక నైపుణ్యాన్ని హట్టి అనుభవంతో జోడించాలని సూచించారు. బంగారం అన్వేషణ, తవ్వకం, వెలికితీత, శుద్ధి, ఆధునిక సాంకేతికత వినియోగం, నిపుణుల సేవలు, మానవ వనరుల శిక్షణ తదితర అంశాల్లో రెండు సంస్థలు సంయుక్తంగా పనిచేసేందుకు కార్యాచరణ రూపొందించాలని సింగరేణి అధికారులను ఆదేశించారు. దేశ ఆర్థిక భద్రతలో బంగారం కీలక పాత్ర పోషిస్తుందని భట్టి విక్రమార్క పేర్కొన్నారు. దేశంలో అందుబాటులో ఉన్న బంగారు ఖనిజ వనరులను శాస్త్రీయంగా అన్వేషించి వెలికితీయడంలో సింగరేణి వంటి ప్రభుత్వ రంగ సంస్థలు ముందుండాలన్నారు. బంగారం దిగుమతులపై ఆధారపడటాన్ని తగ్గించి దేశీయ ఉత్పత్తిని పెంచాల్సిన అవసరం ఉందన్నారు. హట్టి-సింగరేణి భాగస్వామ్య ంతో బంగారం ఉత్పత్తి పెంపు, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం వినియోగం, స్థానిక ఉపాధి కల్పనతోపాటు దేశ ఆర్థికాభివృద్ధికి మేలు జరుగుతుందని తెలిపారు. హట్టి గోల్డ్ మైన్స్‌లోని ప్రొడక్షన్ యూనిట్, ఖనిజ శుద్ధి కేంద్రం, ఎలక్ట్రో విన్నింగ్ కేంద్రాలను ఉప ముఖ్యమంత్రి పరిశీలించారు. గని నుంచి వెలికితీసిన ఖనిజాన్ని వివిధ దశల్లో ప్రాసెస్ చేసి శుద్ధ బంగారంగా మార్చే విధానాన్ని అధికారులు వివరించారు. హట్టి ప్రాజెక్టు ద్వారా రోజుకు సగటున రెండు నుంచి నాలుగు కిలోల బంగారం ఉత్పత్తి అవుతోందని అధికారులు తెలిపారు. యూటి ఓపెన్ కాస్ట్ గోల్డ్ మైన్' వ్యూ పాయింట్ వద్ద నిలబడి బంగారం ముడి మట్టిని వెలికి తీసిన పక్రియను, సేకరించిన ప్రదేశాలను ఆయన ప్రత్యక్షంగా తిలకించారు. ఈ సందర్భంగా ఓపెన్ కాస్ట్ గనిలో ఎంత లోతు నుంచి బంగారం తయారీకి కావలసిన ముడి సరుకును తీశారనే వివరాలను అక్కడి అధికారులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం బంగారం ఖనిజ గనికి సంబంధించిన సమగ్ర మ్యాప్‌లను లోతుగా పరిశీలించారు. బంగారు ఖనిజ అన్వేషణకు ఏ సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగిస్తారని అధికారులను అడిగారు. అక్కడి అధికారులు డిప్యూటీ సీఎంతో మొక్కను నాటించారు.అనంతరం యుటీ భూగర్భ గనిలో జరుగుతున్న బంగారు ఖనిజ తవ్వకాలను పరిశీలిం చారు.

భూగర్భ గనిలో ఖనిజం తవ్వకం, రవాణా, యంత్రాల వినియోగం, కార్మికుల భద్రత తదితర అంశాలను ఉప ముఖ్యమంత్రి అడిగి తెలుసుకున్నారు. ఈ పర్యటనలో సింగరేణి సీఎండీ డాక్టర్ బుద్ధ ప్రకాష్ జ్యోతి, ప్లానింగ్ అండ్ ప్రాజెక్ట్స్ డైరెక్టర్ వెంకటేశ్వర్లు, జనరల్ మేనేజర్ పంకజ్ కులశ్రేష్ఠ, రాయచూరు జిల్లా పరిషత్ సభ్యులు అమ్జద్, హట్టి గోల్డ్ మైన్స్ ఉన్నతాధికారులు అరుణవ ఘోష్, సఫీయుల్లా ఖాన్, విధాత్రి ఉపుంద, యెమ్మూరప్ప గౌడ, రిటైర్డ్ కల్నల్ దస్తగిరిసాహెబ్ దఫేదార్ పాల్గొన్నారు.

# పెనం మీది నుంచి పొయ్యిలో పడ్డట్లు అయ్యింది

(మొదటి పేజీ తరువాయి)

తెలిపారు. శుక్రవారం తెలంగాణ సెక్రటేరియట్‌లో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజుతో ఎంపీ ఈటల రాజేందర్ భేటీ అయ్యారు. అనంతరం సెక్రటేరియట్ మీడియా పాయింట్ వద్ద ఆయన మాట్లాడుతూ.. కేంద్రం ఐదు కిలోల సన్న బియ్యం ప్రజలకు ఇస్తున్నా.. ప్రధాని మోదీ ఫోటో వేయడం లేదని మండిపడ్డారు. ఎవరి జాగీరని మీ ఫొటోలు వేసుకుంటున్నారంటూ కాంగ్రెస్ ప్రభుత్వంలోని నేతలపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. బియ్యం ఇచ్చేది కేంద్రమైతే మీ బొమ్మలెందుకని ప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ.. యూఎస్, యూరప్ వెళ్లి.. భారత్‌లో మత కల్లోలాలు జరుగుతున్నాయని అంటారని విమర్శించారు. లుంబిని పార్క్, గోకుల్ చాట్ వద్ద ఎవరి హయాంలో బాంబులు పేలాయని కాంగ్రెస్ పార్టీ నేతలను ఆయన సూటిగా ప్రశ్నించారు. సీఎం రేవంత్.. దేశ రాజధాని ఢిల్లీకి వచ్చి మీ ఆశీర్వాదంతోపాటు మీ మద్దతు కావాలంటారని వ్యంగ్యంగా అంటారని తెలిపారు. ఇక్కడికి వచ్చి అదే సీఎం రేవంత్.. ప్రధాని మోదీపై విమర్శలు గుప్పిస్తారని పేర్కొన్నారు. మోదీ దేశానికి ప్రధాని కాబట్టే రాష్ట్రానికి ఇన్ని రహదారులు, రైల్వే అభివృద్ధికి నిధులు వచ్చాయని ఎంపీ ఈటల వివరించారు. రాష్ట్రాల అభివృద్ధిలోనే దేశాల అభివృద్ధి ఉందని మోదీ అంటారని గుర్తు చేశారు. కేసీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను కేంద్ర ప్రభుత్వం మాకెంటి ఇచ్చేదని అన్నారన్నారు. అలాగే ప్రధాని మోదీ ఏ ముఖం పెట్టుకుని వస్తున్నారని కేసీఆర్ ప్రశ్నించిన విషయాన్ని గుర్తు చేశారు. అసలు దేశ ప్రధాని మోదీని బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ కేర్ చేయలేదన్నారు. అలా చేయడం రాష్ట్రాలకు మంచిది కాదని.. అరిష్టమని ఆయన తెలిపారు. తెలంగాణలో ఇందిరమ్మ కమిటీలు వేసి పార్టీ నాయకులకు కేటాయించుకుంటున్నారని మల్కాజ్‌గిరి ఎంపీ విమర్శించారు. మీ తాత జాగీరు కాదు అలా చేయడానికి అంటూ కాంగ్రెస్ నేతలపై నిప్పులు చెరిగారు. ఇందిరమ్మ ఇళ్లపై కేంద్రానికి ఎలాంటి వివక్షత లేదన్నారు. మూడు సంవత్సరాలలో రాష్ట్ర ప్రభుత్వం అడిగిన దాని కంటే రూ.100 కోట్లు అధికంగా కేంద్రం ఇచ్చిందన్నారు. మెట్రో ఫేజ్ -1, ఫేజ్ -2 కు కేంద్ర ప్రభుత్వం సహకారం అందిస్తుందని పేర్కొన్నారు. హైదరాబాద్ చుట్ట పక్కల గ్రామాలను కూడా కలిపారని చెప్పారు. కానీ వాటిని పట్టించుకోవట్లేదని విమర్శించారని ఓవర్ బ్రిడ్జ (ఆర్ఓబీ), రైలు అండర్ బ్రిడ్జ (ఆర్‌యూబీ) సదుపాయం లేకపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. వీటి నిర్మాణం చేయాలని కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్విన్ వైష్ణవ్‌ను కలిసి విజ్ఞప్తి చేశామన్నారు. కేంద్రం సహకరిస్తుందని.. కానీ రూపాయి ఇవ్వక పోయినా రాష్ట్ర ప్రభుత్వం సహకారం కావాలని కేంద్ర మంత్రి వివరించారని ఎంపీ ఈటల ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఈ అంశంపై తెలంగాణ సీఎస్‌ను కలిసి మాట్లాడానని రేవంత్ తెలిపారు. హైదరాబాద్‌లో అర్బన్, రూరల్ హౌసింగ్ స్కీం పనులు వేగంగా చేయాలని సీఎస్‌ను కోరినట్లు ఎంపీ ఈటల వివరించారు. రైల్వే పెద్ద టెండర్లలో పాల్గొని నగదు తీసుకుంటున్నారని.. కానీ చిన్న చిన్న టెండరల్లో పాల్గొనట్లేదంటూ ఆయన అసహనం వ్యక్తం చేశారు. దీని వల్ల అభివృద్ధి కావడం లేదన్నారు. మేడ్చల్, మల్కాజ్‌గిరి రైల్వే స్టేషన్లకు అమృత్ పథకంలో భాగంగా రూ.22 కోట్లు కేంద్రం ఇస్తుందని అన్నారు. అన్ని రైల్వేస్టేషన్లు ఫేస్ లిఫ్టింగ్ చేయడానికి కేంద్ర మంత్రి హామీ ఇచ్చారని చెప్పారు. మేడ్చల్, సికింద్రాబాద్ పరిధిలో గేట్ల వద్ద ఆర్‌వోబీ, ఆర్‌యూబీ నిర్మాణం జరుగుతోందని అన్నారు.

# పోలీసింగ్‌లో వృత్తి నైపుణ్య ప్రమాణాలు తప్పనిసరి

(మొదటి పేజీ తరువాయి)

అన్నారు. మాదకద్రవ్యాలు, వ్యవస్థీకృత నేరాలపై ప్రత్యేక దృష్టిసారించామని వెల్లడించారు. ఆయా యూనిట్ల వారీగా నెలవారీ సమీక్షలు తప్పనిసరని స్పష్టం చేశారు. బేసిక్ పోలీసింగ్ విధానాన్ని అమలు చేయాలని సూచించారు. వృత్తిపరమైన ప్రమాణాలు పాటించాలని మార్గనిర్దేశర చేశారు. ఇటీవల సీసీటీఎన్ఎస్‌పై ప్రత్యేకంగా దృష్టి సారించడంతో గతంలో 70 నుంచి 80 శాతంగా ఉన్న.. సీసీటీఎన్ ఎస్ డేటా అప్‌డేట్.. అధికారులు, సిబ్బంది సమష్టి కృషితో 96 శాతానికి చేరడం అభినందనీ యమని డీజీపీ పేర్కొన్నారు. ప్రతి నెల నిర్వహించే క్రైమ్ రివ్యూ సమావేశాలకు మరింత ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. క్షేత్రస్థాయిలో పోలీసులు పాటించాల్సిన ప్రాథమిక విధానాలను కచ్చితంగా అమలు చేయాలని ఆదేశించారు. ప్రొఫెషనల్ స్టాండర్డ్స్‌ను పాటించడాన్ని అధికారులు పోటీగా తీసుకోవాలని సూచించారు. అన్ని జోన్ల డీఐజీలు, మల్టీజోన్ ఐజీలు ఇకపై ఇన్‌స్పెక్షన్ నోట్స్‌ను పరిశీలి ంచాలని డీజీపీ సీవీ ఆనంద్ ఆదేశించారు. ఆయా జిల్లాల పర్యటనలు, పోలీస్‌స్టేషన్ల తనిఖీల సమయంలో గుర్తించే అంశాలపై తక్షణమే చర్యలు తీసుకోవాలని నిర్దేశిరచారు. నేరాల ధోరణిని ముందుగానే గుర్తించి, అవసరమైన చోట ప్రత్యేక కార్యాచరణ చేపట్టాలని సూచించారు. డీజీపీ సీవీ ఆనంద్ అధ్యక్షతన జరిగిన సమీక్షా సమావేశానికి డీజీ (లా అండ్ ఆర్డర్) మహేశ్ భగవత్, సీఐడీ డైరెక్టర్ శిఖా గోయెల్, ఉమెన్ సేఫ్టీ, సీఐడీ డైరెక్టర్ చారు సిన్హా, ఈగల్ డైరెక్టర్ సందీప్ శాండిల్యా హాజరయ్యారు. అలాగే, రాష్ట్రంలోని అన్ని పోలీసు కమిషనర్లు, జిల్లా ఎస్పీలు, ఇతర ఉన్నతాధికారులు, పోలీసు సిబ్బంది ఈ సమావేశంలో పాల్గొన్నారు. అన్ని జోన్ల డీఐజీలు, మల్టీజోన్ ఐజీలు ఇకపై ఇన్‌స్పెక్షన్ నోట్స్‌ను పరిశీలించాలని ఆదేశించారు. రాష్ట్రంలో 7.15శాతం నేరాలు పెరిగాయని డీజీపీ వెల్లడించారు. మాదకద్రవ్యాల కేసుల్లో 46.10శాతం వృద్ధి సాధించిందని అన్నారు. సైబర్, ఆర్థిక నేరాల్లో తగ్గాయని చెప్పుకొచ్చారు. రాష్ట్రంలో మొత్తం నేరాల సంఖ్య మూడేళ్లలో 7.15 శాతం పెరిగాయని వివరించారు. 2023-24లో 2,65,377 కేసులు నమోదుకాగా.. 2025-26లో 2,84,363కు చేరాయని చెప్పారు. లక్ష జనాభాకు నేరాల రేటు 481.58 నుంచి 491.59కి పెరిగిందని తెలిపారు. మాదకద్రవ్యాల కేసులు 2023-24లో 2,026 ఉండగా.. 2025-26లో 2,960కు చేరాయని ప్రస్తావించారు. మూడేళ్లలో 46.10 శాతం పెరిగాయని వెల్లడించారు. వ్యవస్థీకృత నేరాలు 25 నుంచి 451కు పెరిగి 1,704 శాతం వృద్ధిని నమోదు చేశాయని అన్నారు. ట్రాఫిక్ నేరాలు 29,130 నుంచి 31,891కు పెరిగి 9.48 శాతం వృద్ధి చెందాయన్నారు.

# ముఖ్యమంత్రికి రాఖీలు కట్టిన మహిళా మంత్రులు

(మొదటి పేజీ తరువాయి)

ఈ కార్యక్రమాల్లో వరంగల్ జిల్లా నుంచి ప్రాతినిధ్యం వహిస్తోన్న కొండా సురేఖ పాల్గొనలేదు. ముఖ్యమంత్రి పర్యటనలో స్థానిక మంత్రి పాల్గొనకపోవడం చర్చనీయాంశమైంది. పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డిని మంత్రి కొండా సురేఖ తీవ్ర స్థాయిలో వ్యతిరేకిస్తున్నారు. తమ వర్గీయులను అణగదొక్కే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపణలు చేశారు. మరోవైపు పరకాల బహిరంగ సభలో పాల్గొన్న ముఖ్యమంత్రి వచ్చే ఎన్నికల్లో రేవూరి ప్రకాశ్‌రెడ్డిని భారీ ఆధిక్యతతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. వచ్చే ఎన్నికల్లో రేవూరే అభ్యర్థి అన్న సంకేతం ఇచ్చినట్లయ్యింది. ఇది జరిగిన మరుసటి రోజే కొండా సురేఖ కుమార్తె పరకాల నియోజకవర్గంలోని గీసుకొండలో సభ ఏర్పాటు చేసి ముఖ్యమంత్రిపైన, స్థానిక ఎమ్మెల్యేపైన తీవ్ర స్థాయిలో ఆరోపణలు చేయడంతో పాటు వచ్చే ఎన్నికల్లో ఇక్కడి నుంచి పోటీచేస్తానని చెప్పారు. సుస్మిత చేసిన వ్యాఖ్యలను కాంగ్రెస్ అధిష్ఠానం కూడా సీరియస్‌గా తీసుకొన్నట్లు సమాచారం. నేరుగా ముఖ్యమంత్రి పై చేసిన విమర్శలు, ఆరోపణలు కాంగ్రెస్‌లో తీవ్ర స్థాయిలో చర్చనీయాంశంగా మారాయి. ఈ వ్యవహారంలో పీసీసీ క్రమశిక్షణా కమిటీ మంత్రి కొండా సురేఖకు నోటీసు ఇవ్వగా, కుమార్తె చేసిన ఆరోపణలకు తానెలా బాధ్యురాలిని అవుతానని సమాధానం ఇచ్చారు. క్రమశిక్షణా రాహిత్యంగా భావించి నోటీసులివ్వడంతోనే పరిమితం కాకుండా చర్యలకు కూడా ఉపక్రమించే అవకాశం ఉన్నట్లు పార్టీ వర్గాలు చెబుతున్నాయి. ఈ క్రమంలో సీఎం నివాసానికి కొండా సురేఖ వెళ్లడం చర్చనీయాంశంగా మారింది. ఇదిలావుంటే బ్రహ్మకుమారీలు, హోంగార్డులు, మహిళా కానిస్టేబుళ్లు కూడా సిఎం రేవంత్ రెడ్డికి రాఖీలు కట్టారు. వారి పట్ల సిఎం రేవంత్ వాత్సల్యం ప్రకటించారు.

# గవర్నర్‌ను పరామర్శించిన భట్టి

(మొదటి పేజీ తరువాయి)

అనంతరం డిశ్చార్జ్ అయ్యి లోక్ భవన్‌కు చేరుకున్న గవర్నర్ ని శుక్రవారం సాయంత్రం ఉప ముఖ్యమంత్రి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా గవర్నర్ ఆరోగ్య పరిస్థితి గురించి అడిగి తెలుసుకుని, త్వరగా సంపూర్ణ ఆరోగ్యంతో కోలుకోవాలని డిప్యూటీ సీఎం ఆకాంక్షించారు. అలాగే ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు కూడా గవర్నర్‌ను వేరుగా పరామర్శించారు. ఆయన ఆరోగ్యంపై ఆరా తీసారు.

# అర్హులందరికీ ఇళ్లు కేటాయిస్తాం

(మొదటి పేజీ తరువాయి)


లక్కీడ్రాలో పాల్గొన్న మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి.. అర్హులైన పేదలందరికీ నిష్పక్షపాతంగా ఇళ్లు ఇస్తున్నామని తెలిపారు. పేదల ఆత్మగౌరవానికి చిహ్నంగా రూ. వందల కోట్లు ధర పలికే భూముల్లోనూ ఇళ్లు నిర్మించి ఇస్తామన్నారు. మొదటివిడతలో కులం, మతం, పార్టీ చూడకుండా అర్హులందరికీ ఇళ్లు ఇచ్చామని, మరో 10 రోజుల్లో రెండో విడత జాబితా విడుదల చేస్తామన్నారు. 16 నియోజకవర్గాల్లో స్థలాలు సేకరించి టెండర్లు పూర్తిచేశామన్నారు. రెండు, మూడు రోజుల్లో టవర్ల నిర్మాణం ప్రారంభిస్తామని మంత్రి తెలిపారు. ఇళ్ల రిజిస్ట్రేషన్‌కు ఎలాంటి ఛార్జీలు వసూలు చేయట్లేదన్నారు. పదేళ్ల తర్వాత ఇంటిని అమ్ముకునే హక్కు లబ్దిదారులకు ఉందన్నారు. రిజిస్ట్రేషన్ పూర్తయిన తర్వాత ఇంటిని తాకట్టు పెట్టుకునేందుకు అనుమతి ఇవ్వనున్నట్లు తెలిపారు.

# పొంచి ఉన్న మరో వరద ముప్పు

**తొలి అక్షరం/ఖాట్మండు, ఆగస్టు28:** నేపాల్‌లో పెను విషాదాన్ని మిగిల్చిన వరదలలో మరణించిన వారి సంఖ్య శుక్రవారం 547కు చేరింది. సహాయ కార్యక్రమాలు కొనసాగు తుండడంతో శిధిలాల నుంచి మరిన్ని మృతదేహాలు బయటపడుతున్నాయి. భొటెకోషి నది ప్రాంతంలో నీటి మట్టం పెరుగుతుండడంతో మరోసారి వరద ముప్పు పొంచి ఉన్నదన్న ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి. రెండు రోజుల క్రితం ఆకస్మికంగా ముంచుకొచ్చిన వరదలతో తీవ్ర నష్టం వాటిల్లిన ప్రదేశంలో నీటి మట్టాలు పెరుగుతున్నాయని, దీంతో ఆ ప్రాంతంలో మళ్లీ వరదలు సంభవించే అవకాశం ఉన్నదని నేషనల్ డిజాస్టర్ రిస్క్ రిడక్షన్ అండ్ మేనేజ్‌మెంట్ అథారిటీ (ఎన్‌డీఆరఆరఎంఏ) తెలిపింది. బుధవారం వరదలు సంభవించిన ప్రాంతంలోనే బురదతో కూడిన నీటి మట్టం పెరిగిందని, కాబట్టి ఆ ప్రదేశాన్ని మరోసారి వరద నీరు ముంచెత్తవచ్చునని హెచ్చరించింది. **భారత పర్యాటకులను కలిసిన రాయబారి** వరదల కారణంగా హిమాలయ ప్రాంతాల నుంచి ఖాళీ చేయించిన భార తీయ పర్యాటకులను నేపాల్‌లోని భారత రాయబారి శ్రీవాత్సవ శుక్రవారం కలుసు కున్నారు. ఇండిగో విమానంలో ఖాట్మండు నుంచి భారత్‌కు బయలుదేరిన పర్యాటకులకు ఆయన త్రిభువన్ అంతర్జా తీయ విమానాశ్రయంలో వీడ్కోలు పలి కారు. ఇదిలావుండగా టిబెట్‌లోని చైనా - నేపాల్ సరిహద్దులో సంభవించిన వరదల్లో ఐదుగురు చనిపోయారని, 260 మంది విదేశీయులు సహా 558 మంది జాడ తెలియడం లేదని చైనా తెలిపింది. కాగా విపత్తు సహాయ నిధికి నెల జీతం విరాళంగా అందించాలని నేపాల్ ప్రధాని బాలేంద్ర షా, ఆయన క్యాబినెట్ సహచరులు నిర్ణయించారు. శుక్రవారం జరిగిన క్యాబినెట్ సమావేశంలో ఈ మేరకు నిర్ణయం తీసుకున్నారని ఖాట్మండు పోస్ట్ పత్రిక తెలియజేసింది. ఆకస్మిక వరదలలో నష్టపోయిన వ్యక్తులు, వ్యాపారుల కోసం సహాయ, ఆర్థిక, పునరావాస ప్యాకేజీని రూపొందించాలని ఆర్థిక మంత్రిత్వ శాఖను క్యాబినెట్ ఆదేశించింది.

# సెప్టెంబర్ 2 నుంచి బీఆర్ఎస్ పోరుబాట

(మొదటి పేజీ తరువాయి)



కేంద్రాల్లో ధర్నాలు, 3న వ్యవసాయ విధ్వంసంపై అన్ని నియోజకవర్గాల్లో రైతు సదస్సులు, నిరసనలు, 4న మహిళలకు ఇచ్చిన హామీల అమలు వైఫల్యంపై ఆందోళనా కార్యక్రమాలు, 5న ఫీజు రీయింబర్స్‌మెంట్, జాబ్ క్యాలెండర్, యూత్ డిక్లరేషన్‌పై పోరాటం, 6న హైదరాబాద్‌లో నగర సమస్యలపై ఆటోలతో భారీ ర్యాలీ, 7న, ప్రజావాణి కేంద్రాల్లో కాంగ్రెస్ హామీల వైఫల్యంపై వినతిపత్రాలు 8న వారం రోజుల పోరాట కార్యక్రమాలపై అన్ని జిల్లా కేంద్రాల్లో ప్రెస్‌మీట్లు, అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించాలని పార్టీ శ్రేణులను కోరారు. అలాగే సెప్టెంబర్ 10న ఉపాధ్యాయ, ఉద్యోగ సంఘాల నిరసనలకు బీఆర్ఎస్ పార్టీ తరపున సంఘీభావం తెలియజేయాలన్నారు. మొత్తం కార్యక్రమాలను పార్టీ కేంద్ర కార్యాలయం ఎప్పటికప్పుడు సమన్వయం చేస్తుందని కేటీఆర్ తెలిపారు. ప్రతి కార్యక్రమంపై నివేదికలు తీసుకోవడంతోపాటు పార్టీ కేడర్‌ను అప్రమత్తం చేసి నాయకులకు అవసరమైన మార్గదర్శకాలు అందజేస్తామని చెప్పారు. పార్టీ నిర్దేశించిన కార్యాచరణను ప్రతి ఒక్కరూ తమ తమ కార్యక్షేత్రాల్లో విజయవంతం చేసి, కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లో ఎండగట్టాలని విజ్ఞప్తి చేశారు.

# చౌటుప్పల్‌లో భారీగా గంజాయి పట్టివేత

**20.360 కిలోల గంజాయి స్వాధీనం.. ఇద్దరు నిందితుల అరెస్ట్**

**ఒడిశా నుంచి తెలంగాణకు అక్రమంగా తరలిస్తుండగా పట్టుకున్న పోలీసులు.. మూడు సెల్‌ఫోన్లు, కారు స్వాధీనం**




**తొలి అక్షరం/చౌటుప్పల్, ఆగస్టు 28:** చౌటుప్పల్‌లో గంజాయి అక్రమ రవాణాపై పోలీసులు ఉక్కుపాదం మోపారు. ఈగల్ ఫోర్స్ సహకారంతో నిర్వహించిన వాహన తనిఖీల్లో 20.360 కిలోల గంజాయిని పట్టుకుని ఇద్దరు నిందితులను అరెస్ట్ చేశారు. గంజాయి తరలింపునకు ఉపయోగించిన కారుతో పాటు మూడు సెల్‌ఫోన్లను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. చౌటుప్పల్ డీఎస్పీ మధుసూదన్ రెడ్డి ఆదేశాల మేరకు, చౌటుప్పల్ పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్ జి. మన్మథ కుమార్ ఆధ్వర్యంలో ఈ తనిఖీలు చేపట్టారు. ఆగస్టు 27న ఎస్ఐ ఎస్. కృష్ణమాల్‌కు అందిన విశ్వసనీయ సమాచారం మేరకు పోలీసు సిబ్బంది జాతీయ రహదారి65పై హైదరాబాద్ రోడ్డులోని చౌటుప్పల్ విద్యుత్ ఉపకేంద్రం సమీపంలో వాహనాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా అనుమానాస్పదంగా కనిపించిన కారును ఆపి తనిఖీ చేయగా, వెనుక భాగంలోని డిక్కీలో గోధుమరంగు టేపుతో చుట్టిన ప్యాకెట్లు గుర్తించారు. వాటిని పరిశీలించగా గంజాయి ఉన్నట్లు నిర్ధారణ అయింది. మొత్తం 20 ప్యాకెట్లలో 20.360 కిలోల గంజాయి ఉన్నట్లు తూకంలో తేలింది. ఈ కేసులో ఒడిశా రాష్ట్రం కేంద్రపారా జిల్లా రాజ్‌నగర్ గ్రామానికి చెందిన లిత్రిలోచన్ సామంత్రా (30), సాగర్‌బాల్ (23)లిలను పోలీసులు అరెస్ట్ చేశారు. ఒడిశా నుంచి గంజాయిని తక్కువ ధరకు కొనుగోలు చేసి తెలంగాణలో అధిక ధరకు విక్రయించేందుకు తరలిస్తున్నట్లు విచారణలో వెల్లడైనట్లు పోలీసులు తెలిపారు. గంజాయి తరలింపునకు నిందితులకు రూ.50 వేల నగదు ఇస్తామని ఆశ చూపినట్లు విచారణలో వెల్లడైంది.

ఈ అక్రమ రవాణా వెనుక మరికొందరి ప్రమేయం ఉన్నట్లు అనుమాని స్తున్న పోలీసులు, వారి వివరాలపై దర్యాప్తు కొనసా గిస్తున్నారు. నిందితులపై మాదకద్రవ్యాల నియంత్రణ చట్టం కింద కేసు నమోదు చేసి, న్యాయస్థానం ఆదేశాల మేరకు రిమాండ్‌కు తరలించారు. అక్రమంగా మాదకద్రవ్యాలను తరలించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని చౌటుప్పల్ పోలీసులు హెచ్చరించారు.

# చలో సెక్రటేరియట్ ముట్టడికి మాలలు తరలిరావాలి

**• కూచిమల్ల నాగేష్,మాల మహానాడు మండల అధ్యక్షులు**




**తొలి అక్షరం/వలిగొండ, ఆగస్టు 28:** వలిగొండ మండల కేంద్రంలో మాల మహానాడు మండల అధ్యక్షులు కూచిమల్ల నాగేష్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశానికి యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు పెరుమాండ్ల యాదగిరి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ మాలలకు జరుగుతున్న అన్యాయంపై పోరాటం చేయడానికి చలో సెక్రటేరియట్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ సందర్భంగా మాల మహానాడు మండల అధ్యక్షులు కూచిమల్ల నాగేష్ మాట్లాడుతూ మాలలకు విద్య, ఉద్యోగ అవకాశాల్లో జరుగుతున్న అన్యాయాన్ని నివారించేందుకు రోస్టర్ విధానాన్ని సవరించాలని జాతీయ మాల మహానాడు పిలుపుమేరకు ఆగస్టు 31న నిర్వహించే చలో సెక్రటేరియట్ ముట్టడి కార్యక్రమానికి మండలంలోని ప్రతి గ్రామం నుండి మాల విద్యార్థులు, ఉద్యోగులు, మేధావులు పెద్ద సంఖ్యలో సెక్రటేరియట్ ముట్టడి కార్యక్రమానికి తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాల మహానాడు జిల్లా నాయకులు రాపోలు పవన్ కుమార్, మండల ఉపాధ్యక్షులు పుర్మ అంజయ్య, సహాయ కార్యదర్శి కట్ట సురేష్, దాసరి లింగస్వామి, రాపోలు కృష్ణ, రాపోలు మూర్తి, రామలింగం, రాపోలు రమేష్, కేతం ఇంద్రరాజు తదితరులు పాల్గొన్నారు..

# మున్సిపల్ కార్యాలయం ఎదుట అఖిలపక్ష కౌన్సిలర్ల ఆందోళన

**- రికార్డులు చూపించకపోవడంపై తీవ్ర అభ్యంతరం.. రూ.40 లక్షల నిధుల ఖర్చుపై స్పష్టత ఇవ్వాలని డిమాండ్**



**తొలి అక్షరం/చౌటుప్పల్: ఆగష్టు 28:** చౌటుప్పల్ మున్సిపాలిటీ కార్యాలయం ఎదుట అఖిలపక్ష వార్డు కౌన్సిలర్లు గురువారం నిరసనకు దిగారు. కౌన్సిల్ సమావేశాన్ని బహిష్కరించి మున్సిపల్ కార్యాలయం ఎదుట ఆందోళన చేపట్టారు. ప్రజాప్రతినిధులు అడిగిన కీలక రికార్డులను అధికారులు అందుబాటులో ఉంచకపోవడంపై కౌన్సిలర్లు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. మున్సిపల్ కమిషనర్ సమావేశాల మినిట్ పుస్తకం, ఎంపీ రికార్డు, తొలి కౌన్సిల్ సమావేశంలో చేసిన తీర్మానాలు చూపించకపోవడాన్ని వారు తప్పుబట్టారు. ప్రజాప్రతినిధులు అడిగిన రికార్డులను అందుబాటులో ఉంచకుండా ఏకపక్షంగా వ్యవహరించడం సరికాదని మండిపడ్డారు. మున్సిపాలిటీలో జరుగుతున్న వ్యవహారాలపై కౌన్సిలర్లకు పూర్తి సమాచారం అందించాల్సిన బాధ్యత అధికారులపై ఉందన్నారు. అదేవిధంగా మున్సిపల్ కార్యాలయ మరమ్మతుల కోసం విడతల వారీగా ఖర్చు చేసినట్లు చెబుతున్న రూ.40 లక్షల నిధులపై పూర్తి వివరాలు వెల్లడించాలని డిమాండ్ చేశారు. ఇంత పెద్ద మొత్తంలో నిధులు ఖర్చు చేసినప్పుడు పనుల వివరాలు, ఖర్చుల వివరాలు, బిల్లులు, సంబంధిత రికార్డులను ప్రజాప్రతినిధులకు అందుబాటులో ఉంచాల్సిన అవసరం ఉందన్నారు. ఈ విషయంపై పలుమార్లు వివరాలు అడిగినా అధికారులు స్పష్టమైన సమాధానం ఇవ్వడం లేదని ఆరోపించారు. మున్సిపాలిటీలో చేపడుతున్న వివిధ అభివృద్ధి పనులు, నిధుల వినియోగం, పరిపాలనా అంశాలపై కౌన్సిలర్లు ప్రశ్నించినప్పుడు అధికారులు సరైన సమాచారం ఇవ్వకపోవడం ప్రజాస్వామ్య పాలనా విధానానికి విరుద్ధమని అన్నారు. ప్రజల తరఫున ప్రశ్నించే కౌన్సిలర్లకు సమాచారం ఇవ్వకుండా పాలన సాగించడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. మున్సిపల్ కమిషనర్ ఏకపక్ష నిర్ణయాలను మానుకోవాలని, కౌన్సిలర్లకు అవసరమైన అన్ని రికార్డులు, పనుల వివరాలు, నిధుల ఖర్చుకు సంబంధించిన సమాచారాన్ని పారదర్శకంగా అందించాలని డిమాండ్ చేశారు. మున్సిపాలిటీ వ్యవహారాల్లో ప్రజాప్రతినిధులను భాగస్వామ్యం చేస్తూ నిబంధనల ప్రకారం పాలన కొనసాగించాలని కోరారు. ఈ నిరసన కార్యక్రమంలో బీఆర్ఎస్ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కొయ్యడ శేఖర్ గౌడ్, బీజేపీ ఫ్లోర్ లీడర్ బుడ్డ సురేష్, వార్డు కౌన్సిలర్లు ఊదరి యాదయ్య, గడ్డం ఇందిరా రాజరత్నం, పోలేపల్లి లక్ష్మీ ముత్యాలు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా 1వ వార్డ్ సభ్యులు మెరుగు విజయ్ జన్మదిన వేడుకలు

**- టిపిసిసి సభ్యులు సొంటి రెడ్డి రంజిత్ రెడ్డి, గంధం సుధాకర్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది**





**తొలి అక్షరం/నెక్కొండ ఆగస్టు 28:** వరంగల్ జిల్లా నెక్కొండ మండల కేంద్రంలోని ఒకటో వార్డు సభ్యులు మెరుగు విజయ్ పుట్టినరోజు వేడుకలకు ముఖ్య అతిధిగా విచ్చేసి శుభాకాంక్షలు తెలియ చేసిన టీపీసీసీ సభ్యులు సొంటిరెడ్డి రంజిత్ రెడ్డి సోసైటీ చైర్మన్ చల్లా శ్రీపాల్ రెడ్డి నెక్కొండ మేజర్ గ్రామ పంచాయతీ 1వ వార్డ్ సభ్యులు మెరుగు విజయ్ జన్మదినశీ సందర్భంగా కనకదుర్గ ప్రింటింగ్ ప్రెస్ దగ్గర్లో కేక్ కట్ చేయించి జన్మదిన శుభాకాంక్షలు తెలియచేసిన టీపీసీసీ సభ్యులు సొంటిరెడ్డి రంజిత్ రెడ్డి నెక్కొండ సోసైటీ చైర్మన్ చల్లా శ్రీపాల్ రెడ్డి,రామాలయం కమిటీ చైర్మన్ కొమ్మారెడ్డి సుధాకర్ రెడ్డి, సోసైటీ డైరెక్టర్ కేవీ సుబ్బారెడ్డి మాజీ సోసైటీ చైర్మన్ కొమ్మారెడ్డి రవీందర్ రెడ్డి, సీనియర్ డాక్టర్ కూడికల కుమారస్వామి, మాజీ విద్యా కమిటీ చైర్మన్ గరికపాటి కృష్ణ రావు సోషల్ మీడియా కన్వీనర్ రావుల తిరుపతి రెడ్డి,ఎన్ ఎస్ యు ఐ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ బోడ శ్రీకాంత్ నాయక్ మైనారిటీ కాంగ్రెస్ నాయకులు మహ్మద్ అన్వర్ రావుల శ్రీధర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# చెట్లు నాటమంటున్న ప్రభుత్వం.. నరికేస్తున్న స్థానిక యంత్రాంగం!



**చిన్నకొండూరు దేపోని చెరువు పరిధిలో చెట్ల నరికివేతపై కలకలం**


**పంచాయతీ తీర్మానం పేరుతో విచక్షణారహితంగా చెట్ల నరికివేత?**

**రూ.లక్షల విలువైన ప్రజా ఆస్తిపై ఆరోపణలు**

**వివరాలు సేకరించిన విలేకరికి బెదిరింపులు**

**ఎమ్మెల్యే స్పందించాలని గ్రామస్తుల విజ్ఞప్తి**








**తొలి అక్షరం/చౌటుప్పల్, ఆగస్టు 28:** ఒకవైపు పర్యావరణ పరిరక్షణకు ప్రాధాన్యమిస్తూ "చెట్లు నాటండి.. పచ్చదనాన్ని పెంచండి.. పర్యావరణాన్ని కాపాడండి" అంటూ ప్రభుత్వం విస్తృతంగా ప్రచారం చేస్తుంటే.. మరోవైపు చౌటుప్పల్ మండలం చిన్నకొండూరు గ్రామంలో ఇందుకు విరుద్ధమైన పరిస్థితులు నెలకొన్నాయనే ఆరోపణలు కలకలం రేపుతున్నాయి. గ్రామ పరిధిలోని దేపోని చెరువు పరిధిలో చెట్లను విచక్షణారహితంగా నరికివేస్తున్న ఘటన తీవ్ర వివాదానికి దారితీసింది. **పంచాయతీ తీర్మానం పేరుతో చెట్ల నరికివేత?** దేపోని చెరువు పరిధిలోని చెట్ల తొలగింపునకు చట్టబద్ధమైన అనుమతులు ఉన్నాయా? అనే ప్రశ్నలు గ్రామస్తులు, పశుపోషకుల నుంచి వ్యక్తమవుతున్నాయి. అయితే ఈ విషయంపై ప్రశ్నించిన వారికి "పంచాయతీలో తీర్మానం చేశాం.. చట్టపరంగా ఏమైనా చేసుకోండి" అనే ధోరణిలో సమాధానం ఇచ్చినట్లు స్థానికులు ఆరోపిస్తున్నారు. గ్రామపంచాయతీ తీర్మానం ఉన్నంత మాత్రాన ప్రభుత్వ/ప్రజా ఆస్తిగా ఉన్న చెట్లను తొలగించవచ్చా? సంబంధిత శాఖల అనుమతులు తీసుకున్నారా? చెట్ల తొలగింపునకు నిబంధనలు పాటించారా? అనే ప్రశ్నలకు స్పష్టమైన సమాధానం ఇవ్వాల్సిన అవసరం ఉందని గ్రామస్తులు కోరుతున్నారు. **రూ.లక్షల విలువైన ప్రజా ఆస్తి చేతులు మారిందా?** చెట్ల నరికివేత వెనుక రూ.లక్షల విలువైన ప్రజా ఆస్తి చేతులు మారిందనే ఆరోపణలు కూడా వినిపిస్తున్నాయి. అసలు ఎన్ని చెట్లను నరికారు? వాటి విలువ ఎంత? చెట్లను ఎవరు తొలగించారు? నరికిన కలప ఎక్కడికి తరలించారు? దానికి సంబంధించి ఏమైనా అనుమతులు, రికార్డులు ఉన్నాయా? అనే అంశాలపై అధికారులు సమగ్రంగా విచారణ చేయాలని గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు. **సమాచారాన్ని సేకరిస్తున్న విలేకరికి ఫోన్‌లో బెదిరింపులు?** ఈ ఘటనపై క్షేత్రస్థాయిలో సమాచారం సేకరించిన విలేకరికి ఫోన్ ద్వారా బెదిరింపులు వచ్చినట్లు ఆరోపణలు రావడం మరింత చర్చనీయాంశంగా మారింది. ప్రజా సమస్యపై వాస్తవాలను తెలుసుకుని వార్తా కథనం రూపొందించేందుకు ప్రయత్నించిన మీడియా ప్రతినిధులపై బెదిరింపు ధోరణికి దిగడం సరికాదని స్థానికులు పేర్కొంటున్నారు. ప్రజా ఆస్తికి సంబంధించిన వ్యవహారంపై ప్రశ్నలకు సమాధానం చెప్పాల్సిన బాధ్యత సంబంధిత అధికారులపై, ప్రజాప్రతినిధులపై ఉందని వారు స్పష్టం చేస్తున్నారు. **పూర్తి ఆధారాలతోనే వార్తా కథనం** ఈ వ్యవహారంపై క్షేత్రస్థాయిలో సమాచారం సేకరించి, అందుబాటులో ఉన్న ఆధారాలు, సంబంధిత వివరాలను పరిశీలించిన అనంతరం ఈ వార్తా కథనం రూపొందించబడింది. ప్రజా ప్రయోజనానికి సంబంధించిన అంశాన్ని ప్రజల దృష్టికి తీసుకురావడమే ఈ కథనం ఉద్దేశమని స్పష్టం చేయాల్సిన అవసరం ఉంది. అయితే, చెట్ల నరికివేతకు సంబంధించిన ఆరోపణలపై సంబంధిత అధికారులు సమగ్ర విచారణ నిర్వహించి వాస్తవాలను నిర్ధారించాల్సి ఉంది. **పంచనామా నిర్వహించి.. మిగిలిన చెట్లను కాపాడాలి** దేపోని చెరువు పరిధిలో జరిగిన చెట్ల నరికివేతపై ఉన్నతాధికారులు తక్షణమే స్పందించి పంచనామా నిర్వహించాలని గ్రామస్తులు కోరుతున్నారు. నిబంధనలు ఉల్లంఘించి చెట్లను నరికివేసినట్లు తేలితే బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు. అలాగే మిగిలి ఉన్న చెట్లను తక్షణమే రక్షించి, ప్రజా ఆస్తికి ఎలాంటి నష్టం జరగకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. **స్పందిస్తారా ప్రజాప్రతినిధులు?** ఈ వ్యవహారంపై మునుగోడు ఎమ్మెల్యే స్పందించి వాస్తవాలను వెలుగులోకి తీసుకురావాలని చిన్నకొండూరు గ్రామస్తులు విజ్ఞప్తి చేస్తున్నారు. పర్యావరణ పరిరక్షణకు ప్రభుత్వం ఇస్తున్న ప్రాధాన్యం క్షేత్రస్థాయిలోనూ కనిపించేలా చర్యలు తీసుకోవాలని, ప్రజా ఆస్తికి సంబంధించిన ఆరోపణలపై నిష్పక్షపాత విచారణ జరిపించాలని వారు కోరుతున్నారు. "ప్రభుత్వం చెట్లు నాటమంటోంది.. మరి ప్రభుత్వ పరిధిలోని చెట్లే నరికివేయబడుతుంటే బాధ్యత ఎవరిది?" అన్న ప్రశ్న ఇప్పుడు చిన్నకొండూరులో ప్రధాన చర్చగా మారింది.



# రెడ్లవాడ ప్రాథమిక సహకార సంఘంలో వనమహోత్సవం


**● మొక్కలు నాటిన పిఎసిఎస్ రెడ్లవాడ చైర్మన్ ఆవుల శ్రీనివాస్**



**తొలి అక్షరం/నెక్కొండ ఆగస్టు 28:** వరంగల్ జిల్లా నెక్కొండ మండల పరిధిలోని రెడ్లవాడ ప్రాథమిక సహకార సంఘం ఆధ్వర్యంలో వనమహోత్సవ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పిఎసిఎస్ రెడ్లవాడ చైర్మన్ ఆవుల శ్రీనివాస్ మొక్కలు నాటారు. పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటి సంరక్షణ బాధ్యత తీసుకోవాలని ఆయనసూచించారు. కార్యక్రమంలో సీఈవో మోడం సురేష్, డైరెక్టర్లు బాదావత్ వెంకట్రావు,పొల్లబోయిన వెంకన్న,వర్రె సూరయ్య, మాలోత్ శివలాల్, గూగులోతు వీరన్న, కర్ణ కంటీ అనిత,యాకయ్య ఎడ్ల సురేందర్, మరియు రైతులు ,మూల భద్రయ్య గొలుసు రమేష్, బర్ల వీరభద్రం, గూగులోతు మామోజీ ఎడమ రమేష్, సింగారపు రాజు,సుంకరబోయిన రాజు, జిల్లా ఉప్పలయ్య తదితరులు పాల్గొన్నారు.

# పోచమ్మ గుడి నిర్మాణానికి ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ రూ.51 వేల విరాళం

**- వెలిజర్ల పోచమ్మ ఆలయానికి ఎమ్మెల్యే ఆర్థిక సహాయం**



**తొలి అక్షరం/షాద్ నగర్, ఆగస్టు28:** ఫరూఖ్‌నగర్ మండలం వెలిజర్ల గ్రామంలో నిర్మిస్తున్న పోచమ్మ దేవాలయానికి షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ రూ.51 వేల విరాళం అందించారు. ఈ విరాళాన్ని గ్రామ సర్పంచ్ ఆర్. బాబు నాయక్, గ్రామ నాయకులు జాంగారి రవి, జాంగారి జంగయ్యలకు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామ ప్రజల ఆధ్యాత్మిక విశ్వాసాలకు అండగా నిలుస్తూ ఆలయ నిర్మాణానికి తన వంతు సహకారం అందించినట్లు తెలిపారు. ఆలయ నిర్మాణానికి సహకరించడం తనకు సంతోషంగా ఉందన్నారు. ఎమ్మెల్యే అందించిన విరాళానికి గ్రామ పెద్దలు, ఆలయ కమిటీ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. పోచమ్మ తల్లి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖశాంతులతో ఉండాలని ఆకాంక్షించారు. ఈ నెల 30న జరిగే ఆలయ ప్రారంభోత్సవానికి ఎమ్మెల్యేను ఆహ్వానించగా, తప్పకుండా హాజరవుతానని ఆయన హామీ ఇచ్చారు. కార్యక్రమంలో గ్రామ నాయకులు, ఆలయ కమిటీ సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్‌కు మహిళా నేతల రాఖీలు

**- అన్నగా ఆప్యాయత.. రాఖీ కట్టిన మహిళలకు రూ.50 వేల కానుక**





**తొలి అక్షరం/షాద్ నగర్, ఆగస్టు28:** షాద్‌నగర్ ఎమ్మెల్యే, రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్ వీర్లపల్లి శంకర్ స్వగృహంలో రాఖీ పౌర్ణమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. పలు మండలాలకు చెందిన మహిళా అధ్యక్షురాళ్లు, పట్టణ మహిళా అధ్యక్షురాలు నాగమణి, పిట్ట రజిత, అనసూయ, బాలమణి తదితరులు ఎమ్మెల్యేకు రాఖీలు కట్టి రాఖీ పౌర్ణమి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ రాఖీలు కట్టిన మహిళలకు అన్నగా రూ.50 వేల నగదుతో పాటు పట్టువస్త్రాలను కానుకగా అందజేశారు. మహిళల పట్ల తనకున్న ఆప్యాయతను చాటుతూ కుటుంబ సభ్యుల మధ్య ఆనందోత్సాహాలతో వేడుకలను నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పసుల బుచ్చయ్య, చేగూర్ సర్పంచ్ శ్రీశైలం, వెంకమ్మగూడ సర్పంచ్ అశోక్, వెల్జెర్ల సర్పంచ్ బాబు నాయక్, నర్సప్పగూడ మాజీ సర్పంచ్ కృష్ణ, వైస్ చైర్మన్ తుపాకుల శేఖర్, చేగూర్ డిప్యూటీ సర్పంచ్ శివ, లింగారెడ్డిగూడ ఉపసర్పంచ్ అశోక్, అప్పారెడ్డిగూడ మాజీ ఉపసర్పంచ్ సీతారాం, జాంగారి రవి, కొత్తూరు నర్సింలు, నెహ్రూ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# మొదల్లగూడలో సోదరీమణులతో ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి రాఖీ వేడుకలు

**- సోదరాభిమానానికి ప్రతీకగా ఎమ్మెల్సీ నవీన్ రెడ్డికి రాఖీ కట్టిన సోదరీమణులు**



**తొలి అక్షరం/షాద్ నగర్, ఆగస్టు28:** నందిగామ మండలం మొదల్లగూడ గ్రామంలో రాఖీ పౌర్ణమి వేడుకలు ఆప్యాయంగా జరిగాయి. రాఖీ పండుగ సందర్భంగా ఉమ్మడి పాలమూరు ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి తన సోదరీమణులు సురేఖ, సుస్మితలతో కలిసి వేడుకల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సోదరీమణులు నవీన్ రెడ్డికి రాఖీలు కట్టి, సోదరాభిమానాన్ని చాటుకున్నారు. అనంతరం ఆయనకు ఆశీర్వాదాలు అందించారు. సోదరసోదరీమణుల మధ్య ప్రేమానురాగాలు, ఆత్మీయతకు ప్రతీకగా రక్షాబంధన్ పండుగ నిలుస్తుందని ఈ సందర్భంగా పేర్కొన్నారు. కుటుంబ సభ్యుల సమక్షంలో జరిగిన ఈ వేడుకలు సంతోషకర వాతావరణంలో సాగాయి. రాఖీ పండుగ సందర్భంగా పరస్పరం శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు. ఈ వేడుకలు కుటుంబ బంధాల విలువను చాటుతూ అందరినీ ఆకట్టుకున్నాయి.

# ఫరూక్‌నగర్ జామే మసీదులో ఘనంగా 'ఆసారే ముబారక్'

**● భారీగా హాజరైన ముస్లిం సోదరులు...**



**తొలి అక్షరం/షాద్ నగర్, ఆగస్టు28:** మహమ్మద్ ప్రవక్త జయంతిని పురస్కరించుకుని రంగారెడ్డి జిల్లా షాద్‌నగర్ మున్సిపాలిటీ పరిధిలోని ఫరూక్‌నగర్ జామే మసీదులో శుక్రవారం ఆసారే ముబారక్ కార్యక్రమాన్ని అత్యంత భక్తిశ్రద్ధలతో, ఘనంగా నిర్వహించారు. మసీదు ఇమామ్‌లు సయ్యద్ షాబుద్దీన్, సయ్యద్ అజరుద్దీన్ హాఫెజ్ ల ఆధ్వర్యంలో ఈ వేడుకలు జరిగాయి. ఈ కార్యక్రమానికి ముస్లిం మత పెద్దలు రిజ్వాన్ పాషా ఖాద్రి హాఫెజ్, ఖాజీ సయ్యద్ ముక్తాదిర్ అలీ, మునవర్ అలీ హాఫెజ్, ఏతేశం హాఫిజ్, సయ్యద్ నదీమ్ హాఫిజ్, షోయబ్ అత్తరి హాఫిజ్, సిరాజ్ హాఫిజ్ లతో పాటు మస్జిద్ కమిటీ అధ్యక్షుడు యూసుఫ్, యాకూబ్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మత పెద్ద రిజ్వాన్ పాషా ఖాద్రి మాట్లాడుతూ... మహమ్మద్ ప్రవక్త బోధనలు శాంతి, సహనం, సఖ్యతకు ప్రతీకలని పేర్కొన్నారు. ప్రవక్తను స్మరిస్తూ స్వీకరించే పవిత్ర జలంతో సమస్త రోగాలు నయమవుతాయని తెలిపారు. కార్యక్రమంలో భాగంగా మహమ్మద్ ప్రవక్త పవిత్ర వెంట్రుకలను భక్తుల సందర్శనార్థం ప్రదర్శించారు. వీటిని తిలకించేందుకు పట్టణంతో పాటు చుట్టుపక్కల ప్రాంతాల నుంచి ముస్లింలు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ వేడుకల్లో మస్జిద్ కమిటీ సభ్యులు, స్థానిక యువకులు, ముస్లిం సోదరులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మేనకోడలు వివాహ వేడుకలో సీఎం రేవంత్ రెడ్డి

**- సీఎం రేవంత్ రెడ్డిని కలిసిన మాజీ జెడ్పీటీసీ తాండ్ర విశాల శ్రవణ్ రెడ్డి**



**తొలి అక్షరం/షాద్ నగర్,ఆగస్టు28:** షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మేనకోడలు వివాహ వేడుక మల్లికా గార్డెన్స్‌లో శుక్రవారం ఘనంగా జరిగింది. ఈ వేడుకకు ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ సందర్భంగా మాజీ జెడ్పీటీసీ తాండ్ర విశాల శ్రవణ్ రెడ్డి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. సీఎం రేవంత్ రెడ్డి ఆయనను ఆత్మీయంగా పలకరించి సాదరంగా అభివాదం చేశారు. ఈ సందర్భంగా ఇరువురి మధ్య కొద్దిసేపు ఆత్మీయ పలకరింపు జరిగింది. వివాహ వేడుకలో ముఖ్యమంత్రి పాల్గొనడంతో కార్యక్రమానికి మరింత ప్రత్యేకత సంతరించుకుంది. ఈ వేడుకకు పలువురు ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, స్థానిక నాయకులు, కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు పెద్ద సంఖ్యలో హాజరై నూతన దంపతులను ఆశీర్వదించారు.

# మర్లబాడ తండాలో ఘనంగా తీజ్ ఉత్సవాలు

**-యూత్ అధ్యక్షులు మూడు రాంబాబు, ఉపాధ్యక్షులు మూడు నవీన్**





**తొలి అక్షరం/నెక్కొండ ఆగస్టు 28:** వరంగల్ జిల్లా నెక్కొండ మండలం చెరువు ముందు గ్రామపంచాయతీ పరిధిలోని మర్లవాడ తండాలో తీజ్ ఉత్సవాలు ఘనంగా నిర్వహించడం జరిగింది. అనధిగా వస్తున్న ఆచార సంప్రదాయాలను, కొనసాగిస్తూ లంబాడ సంప్రదాయాలను కొనసాగిస్తూ యువతరాన్ని కూడా ఆచార సంప్రదాయాలను కొనసాగించే విధంగా యూత్ ను ప్రోత్సహించడం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో మూడు రాంబాబు, మూడు నవీన్ ముడు సోమ, మూడు రమేష్ ముడు శ్రీకాంత్,మూడు శేఖర్, మూడు శ్రీధర్,మూడు గణేష్,అజ్మీరా నరేష్,అజ్మీరా సురేష్, అజ్మీర సుమన్ తండా యువతులు తదితరులు పాల్గొన్నారు.

# రాఖీ పండుగ సందర్భంగా టిపిసిసి సభ్యులకు రాఖీ కట్టి శుభాకాంక్షలు తెలిపిన చంద్రుగొండ సర్పంచ్ బక్కి కవిత అశోక్



**తొలి అక్షరం/నెక్కొండ ఆగస్టు 28:**
వరంగల్ జిల్లా నెక్కొండ మండల కేంద్రంలో రక్షాబంధన్ సందర్భంగా టీపీసీసీ సభ్యులు సొంటిరెడ్డి రంజిత్ రెడ్డి కి రాఖీ కట్టి రక్షా బంధన్ శుభాకాంక్షలు తెలియచేసిన చంద్రుగొండ సర్పంచ్ బక్కి కవిత -అశోక్‌రక్షా బంధన్ పురస్కరించుకొని నర్సంపేట నియోజకవర్గ తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ సభ్యులు సొంటిరెడ్డి రంజిత్ రెడ్డి కి రాఖీ కట్టి రక్షా బంధన్ శుభాకాంక్షలు తెలియచేసిన చంద్రుగొండ సర్పంచ్, మాజీ ఎంపీపీ మాజీ జడ్పీటీసీ బక్కి కవిత -అశోక్ పాల్గొన్నారు.

# రేగుల తండాలో వైభవంగా స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం




**తొలి అక్షరం/కొడకండ్ల ఆగస్టు 28:** రేగుల తండా గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద శుక్రవారం సర్పంచ్ గుగులోతు వినోద ఆధ్వర్యంలో అర్హులైన లబ్ధిదారులకు స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ గుగులోతు వినోద మాట్లాడుతూ... అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ పథకాలు అందాలనేదే తమ ప్రధాన ధ్యేయమని తెలిపారు. కొత్త స్మార్ట్ రేషన్ కార్డుల ద్వారా లబ్ధిదారులకు ఎంతో మేలు జరుగుతుందని, సరుకుల పంపిణీలో మరింత పారదర్శకత పెరుగుతుందని అన్నారు. భవిష్యత్తులో కూడా గ్రామాభివృద్ధికి, ప్రజల సంక్షేమానికి నిరంతరం కృషి చేస్తామని ఈ సందర్భంగా హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో జీపీఓ , గ్రామ ఉప సర్పంచ్, వార్డు సభ్యులు, పంచాయతీ కార్యదర్శి, పంచాయతీ సిబ్బందితో పాటు గ్రామ ప్రజలు, లబ్ధిదారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# రోడ్డుపై గుంతలను పూడ్చిన ఆటో యూనియన్ సభ్యులు




**తొలి అక్షరం/రామన్నపేట, ఆగస్టు 28 :** రామన్నపేట మండల కేంద్రం నుంచి అమ్మనబోలు వెళ్లే రహదారిపై గుంతలు ఏర్పడడంతో శ్రీ మత్స్యగిరి లక్ష్మీనరసింహస్వామి ఆటో యూనియన్ ఆధ్వర్యంలో శుక్రవారం శ్రమదానం నిర్వహించి గుంతలను పూడ్చారు. ఈ సందర్భంగా యూనియన్ సభ్యులు మాట్లాడుతూ.. అధికారులు పట్టించుకోకపోవడంతో ప్రమాదాలు సంభవిస్తున్నాయి అని పేర్కొన్నారు. నిత్యం ఈ రహదారిలో వందల వాహనాలు తిరుగుతాయని అన్నారు. ప్రయాణం సాఫీగా సాగేందుకు రహదారి బాగుండాలని, గుంతల్లో మట్టి పోసి తాత్కాలికంగా పూడ్చామని తెలిపారు. అధికారులు స్పందించి రహదారికి మరమ్మత్తులు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో యూనియన్ అధ్యక్షులు తుర్కపల్లి ఉప్పలయ్య, మేకల రాములు, కప్పుల రమేష్, గంటెపాక బిక్షం, లక్ష్మయ్య చారి, ఎండి మజ్జు, బొంగు బిక్షం తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా యూత్ అధ్యక్షుడు నిమ్మల శీను జన్మదిన వేడుకలు

**- కేక్ కట్ చేసిన శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ నాయకులు**



**తొలి అక్షరం/నర్సింహులపేట ఆగస్టు 28:** నర్సింహులపేట మండల కాంగ్రెస్ పార్టీ గ్రామ యూత్ అధ్యక్షుడు నిమ్మల శ్రీనివాస్ యాదవ్ జన్మదిన వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మాజీ మండల అధ్యక్షుడు జినుకల రమేష్, సర్పంచ్ పెదమాముల యాకయ్య, ఉప సర్పంచ్ కాసా యాకయ్య, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి కేక్ కట్ చేసి ఘనంగా సన్మానించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ నిమ్మల శ్రీనివాస్ యూత్ కాంగ్రెస్ బలోపేతానికి కృషి చేస్తున్న సేవలను గుర్తిస్తున్నారు. కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తున్న నాయకుడని కొనియాడారు. కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు పొన్నం శ్రీకాంత్, కాంగ్రెస్ నాయకులు అలవాల శ్రీను, ప్రభాకర్ రెడ్డి, డాక్టర్ వెంకన్న, నరసయ్య పాష కాంగ్రెస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# నెక్కొండ సర్కిల్ నూతన సీఐగా బాధ్యతలు స్వీకరించిన ఫణిదర్‌కి ఘన స్వాగతం

**- పలికిన మార్కెట్ చైర్మన్ రావుల హరీష్ రెడ్డి, నెక్కొండ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు నెక్కొండ సర్పంచ్ పెండ్యాల హరి ప్రసాద్, నెక్కొండ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు లావుడ్య తిరుమల్ చౌహాన్.**



**తొలి అక్షరం/నెక్కొండ ఆగస్టు 28:** వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని నెక్కొండ సర్కిల్ నూతన సర్కిల్ ఇన్స్పెక్టర్ సీఐ గా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన ఫణిదర్ ని మంగళవారం నెక్కొండ సిఐ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి, పుష్పగుచ్చం అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా మార్కెట్ చైర్మన్ రావుల హరీష్ రెడ్డి గారు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు నెక్కొండ సర్పంచ్ పెండ్యాల హరిప్రసాద్ నెక్కొండ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు లావుడ్య తిరుమల్ చౌహాన్ (అడ్వకేట్) లావుడ్య తిరుమల్ చౌహాన్ గార్లు మాట్లాడుతూ, నెక్కొండ మండలం శాంతిభద్రతల పరిరక్షణలో పోలీస్ శాఖ అందిస్తున్న సేవలు అభినందనీయమని, నూతన జ× గారి నేతృత్వంలో మండలంలో నేరాల నియంత్రణ, గంజాయి, అక్రమ మద్యం అరికట్టడం, యువతను చెడు మార్గాల నుండి కాపాడటంలో మరింత సమర్థవంతంగా పని చేయాలని కోరారు. ప్రజలకు పోలీసులు ఎల్లవేళలా అందుబాటులో ఉండి, ఫ్రెండ్లీ పోలీసింగ్ విధానాన్ని కొనసాగించాలని విజ్ఞప్తి చేశారు. కాంగ్రెస్ పార్టీ తరపున పోలీస్ శాఖకు పూర్తి సహకారం అందిస్తామని తెలిపారు. నూతన CI ఫణిదర్ మాట్లాడుతూ, నెక్కొండ సర్కిల్ పరిధిలో శాంతిభద్రతలకు విఘాతం కలగకుండా కఠినంగా వ్యవహరిస్తామని, ప్రజల సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ రావుల హరీష్ రెడ్డి గారు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు నెక్కొండ సర్పంచ్ పెండ్యాల హరిప్రసాద్ నెక్కొండ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు లావుడ్య తిరుమల్ చౌహాన్ (అడ్వకేట్) నెక్కొండ మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ రెడ్లవాడ సొసైటీ చైర్మన్ ఆవుల శ్రీనివాస్ సూరిపల్లి సొసైటీ చైర్మన్ మాదాటి శ్రీనివాస్ మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కొనిజెటి బిక్షపతి పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఈదునూరి సాయి కృష్ణ మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు హనుమంతరావు ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు భాను ప్రకాష్ ఎస్సీ సెల్ జిల్లా నాయకులు రత్నం వెంకటాపురం సర్పంచ్ కవిత అఖిల్ చిన్న కోర్పోల్ సర్పంచ్ బానోత్ అనిత బద్రు నాయక్ కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు దూదిమెట్ల రాజమౌళి వెంకటాపురం మాజీ సర్పంచ్ హటియ నాయక్ తదితరులు పాల్గొన్నారు

# చిన్న కొర్పోల్ గ్రామంలో కొత్త ఫాగింగ్ మిషన్ ద్వారా దోమల పిచికారి

**• చిన్న కొర్పోల్ సర్పంచ్ బానోతు అనిత- బద్రు నాయక్**







**తొలి అక్షరం/నెక్కొండ ఆగస్టు 28:** వరంగల్ జిల్లా నెక్కొండ మండల కేంద్రంలోని చిన్న కొర్పోల్ గ్రామంలో సాయంత్రం కొత్త ఫాగింగ్ మిషన్ కొనుగోలు చేసి మిషన్ ద్వారా దోమల మందు పిచికారిని వాడ, వాడలో వీధి, వీధిలో గ్రామం మొత్తం కూడా దగ్గరుండి గ్రామ సర్పంచ్ బానోత అనిత -బద్రు నాయక్ దోమల మందులను పిచికారి చేయించడం జరిగింది. ప్రస్తుత ఉన్నటువంటి రోజులలో గ్రామంలో దోమల బెడద పరిస్థితి విషమంగా ఉండడంతో సర్పంచ్ గమనించి, దోమలు పిచికారి చేయించడం జరిగింది. కార్యక్రమంలో గ్రామ సిబ్బంది బొక్కల సంపత్, ఎలుక వంశీ, కారోబార్ పిట్టల రాజ్ కుమార్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# వరలక్ష్మీ వ్రతం ఘనంగా నిర్వహణ



**తొలి అక్షరం/రామన్నపేట ఆగస్టు 28:** శ్రావణ మాస పౌర్ణమి శుక్రవారం సందర్భంగా మహిళలు వరలక్ష్మీ దేవి వ్రతాన్ని భక్తి శ్రద్ధలతో ఆచరించారు. ఈ సందర్భంగా పసుపు, బొట్టు, చీర, గాజులు, వాయినం ఇచ్చిపుచ్చుకున్నారు. అనంతరం అన్నదానం, తీర్థ ప్రసాదాలు స్వీకరించి పాడి పంటలు సుభిక్షంగా ఉండాలని, లక్ష్మీదేవి అనుగ్రహం ఉండాలని మహిళలు మనసారా కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్, మహిళా సంఘం అధ్యక్షురాలు, వివోఏలు, మహిళలు పాల్గొన్నారు.

# గిరిజన సంస్కృతికి నిదర్శనం 'తీజ్' పండుగ: పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి



**తొలి అక్షరం/కొడకండ్ల ఆగస్టు 28:** గిరిజన సంస్కృతి, విశిష్ట సంప్రదాయాలకు 'తీజ్' పండుగ ప్రతీకగా నిలుస్తుందని పాలకుర్తి శాసనసభ్యురాలు మామిడాల యశస్విని రెడ్డి పేర్కొన్నారు. కొడకండ్ల మండలం ఉమ్మడి మైదం చెరువు పంచాయతీ పరిధిలోని గిర్ని తండా గ్రామస్తుల ప్రత్యేక ఆహ్వానం మేరకు శుక్రవారం నిర్వహించిన తీజ్ ఉత్సవాల్లో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొని, ప్రజలకు, మహిళలకు మరియు యువతులకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ, ఆడపడుచులు సాంప్రదాయ వస్త్రధారణతో పాటలు పాడుతూ, ఆనందోత్సాహాల మధ్య తీజ్ వేడుకలను ఘనంగా నిర్వహించుకోవడం ఎంతో సంతోషాన్ని కలిగిస్తుందన్నారు. గిరిజనుల ఆచార వ్యవహారాలను, సంస్కృతీ సంప్రదాయాలను పరిరక్షించి, భావితరాలకు అందించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని చెప్పారు. తండాల అభివృద్ధికి, గిరిజనుల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని, ప్రజా సమస్యల పరిష్కారానికి ఎల్లప్పుడూ ముందుంటానని ఈ సందర్భంగా హామీ ఇచ్చారు. అనంతరం తండా మహిళలతో కలిసి ఎమ్మెల్యే ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. సంప్రదాయ నృత్యాలను వీక్షించి, గ్రామ పెద్దలు, మహిళలతో ఆప్యాయంగా ముచ్చటించి వారి క్షేమ సమాచారాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా గిర్ని తండా ప్రజలు ఎమ్మెల్యే యశస్విని రెడ్డికి ఘనంగా స్వాగతం పలికి, సంప్రదాయ పద్ధతిలో శాలువాతో సన్మానించారు. స్థానిక ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ మండల, గ్రామ స్థాయి నాయకులు, ముఖ్యాధికారులు, యూత్ నాయకులు, మహిళలు మరియు గిర్ని తండా గ్రామ ప్రజలు, పరిసర తండాల ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# బోగారంలో శ్రీ మరుంధతి మాత బోనాల జాతర ఘనంగా నిర్వహణ




**తొలి అక్షరం/రామన్నపేట ఆగస్టు 28:** యాదాద్రి భువనగిరి జిల్లా రామన్నపేట మండలం బోగారం గ్రామంలో బుధవారం రాఖీ పౌర్ణమి సందర్భంగా పద్మశాలి కుల బంధువుల ఆధ్వర్యంలో శ్రీ మరుంధతి మాత (మద్దెలమ్మ తల్లి) బోనాల జాతర ఘనంగా నిర్వహించారు. ఉదయాన్నే శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి, బొడ్రాయి, గ్రామ దేవతలకు ప్రత్యేక పూజలు నిర్వహించి, పద్మశాలి మహిళలు భక్తిశ్రద్ధలతో బోనాలు సమర్పించారు. గ్రామ ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని అమ్మవారిని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో వనం నరసింహ, వనం కృష్ణయ్య, కందగట్ల శ్రీనివాసులు, జెల్ల మార్కొండలు, రాపోలు బలరాం, గుర్రం బిక్షపతి, కోడి పాండునాదు, గుర్రం వెంకటరమణ, భోగ ఈశ్వరయ్య, రచ్చ ఆనందు, జిల్లా వెంకటేశ్వర్లు, భోగ పుష్పలత, రాపోలు చంద్రకళ, జెల్ల మల్లేశం, గుర్రం లక్ష్మణ్ తదితర కుల పెద్దలు, మహిళలు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# పేదల నోటికాడి బియ్యానికి పక్కదారి.. రేషన్ డీలర్ల దందా?

**కార్డుదారులకు కోతలు.. మిగులు బియ్యానికి గుట్టుచప్పుడు కాని రూట్లు?**

**ప్రభుత్వ సరుకు పేదలకా.. దందాకోసమా?**

**రేషన్ షాపులపై నిఘా లేకపోవడంతో అక్రమాలకు అడ్డుకట్ట ఎక్కడ?**




**తొలి అక్షరం/ఏన్కూర్ ఆగస్టు 28:** ఖమ్మం జిల్లా ఏన్కూర్ మండలంలో పేదల కడుపు నింపేందుకు ప్రభుత్వం ఉచితంగా అందిస్తున్న రేషన్ బియ్యం కొందరి చేతుల్లో దందాకు మారుతోందనే తీవ్ర ఆరోపణలు వినిపిస్తున్నాయి. లబ్ధిదారులకు పూర్తిస్థాయిలో అందాల్సిన బియ్యంలో కోతలు పెడుతూ, మిగిలిన సరుకును పక్కదారి పట్టిస్తున్నారనే విమర్శలు ప్రజల్లో వ్యక్తమవుతున్నాయి. పేదల నోటికాడి ముద్దకే కోత పెడుతూ అక్రమ లాభాలకు తెరలేపుతున్నారా అనే ప్రశ్నలు ఇప్పుడు రేషన్ వ్యవస్థపై చర్చకు దారితీస్తున్నాయి. ప్రతి రేషన్ కార్డుదారుడికి ప్రభుత్వం నిర్ణయించిన కోటా మేరకు బియ్యం అందాల్సి ఉంది. కానీ కొన్నిచోట్ల బరువులో కోతలు, పంపిణీలో అవకతవకలు జరుగుతున్నాయనే ఆరోపణలు ఉన్నాయి. ఒక్కో కార్డుపై కొద్ది కిలోల చొప్పున కోత పెడితే, నెలాఖరుకు భారీగా బియ్యం మిగులుతుందనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఆ మిగులు బియ్యం ఎక్కడికి వెళ్తోంది? ఎవరి చేతుల్లోకి చేరుతోంది? అనే ప్రశ్నలకు సమాధానం చెప్పాల్సిన బాధ్యత అధికారులపై ఉందని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. పేదల కోసం ఉద్దేశించిన ప్రభుత్వ బియ్యం నిజంగానే లబ్ధిదారుల ఇంటి గడప దాటుతోందా? లేక కొందరి అక్రమార్జనకు మార్గంగా మారుతోందా? అన్న సందేహాలు వ్యక్తమవుతున్నాయి. రేషన్ షాపులకు వచ్చిన మొత్తం స్టాక్, పంపిణీ చేసిన బియ్యం, మిగిలిన నిల్వలపై క్షేత్రస్థాయిలో తనిఖీలు నిర్వహిస్తే అసలు వాస్తవాలు వెలుగులోకి వస్తాయని పలువురు అభిప్రాయపడుతున్నారు. రేషన్ షాపుల్లో రికార్డులు ఒకలా.. పంపిణీ మరోలా జరుగుతోందా? అనే అనుమానాల నేపథ్యంలో ప్రతి దుకాణంపై ఆకస్మిక తనిఖీలు నిర్వహించాలని డిమాండ్ పెరుగుతోంది. ఈ-పాస్ యంత్రాల లావాదేవీలు, స్టాక్ రిజిస్టర్లు, గోదాం నుంచి వచ్చిన సరుకు వివరాలు, లబ్ధిదారులకు పంపిణీ చేసిన పరిమాణాలను సరిపోల్చి విచారణ జరపాలని ప్రజలు కోరుతున్నారు. అక్రమాలు జరిగితే కేవలం హెచ్చరికలతో సరిపెట్టకుండా బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని, రేషన్ డీలర్‌షిప్‌లను రద్దు చేయాలని డిమాండ్ చేస్తున్నారు. పేదల బియ్యంపై దందా చేసే వారికి కొరడా ఝుళిపించాల్సిందేనని ప్రజలు స్పష్టం చేస్తున్నారు.

# సిరిపురంలో మరుద్వజ (మద్దెలమ్మ) బోనాల పండుగ





**తొలి అక్షరం/రామన్నపేట ఆగస్టు 28;** రాఖీ పౌర్ణమి సందర్భంగా సిరిపురం గ్రామంలో మరుద్వజ (మద్దెలమ్మ) బోనాల పండుగ అత్యంత వైభవంగా జరిగింది. ఉదయం శివ భక్త మార్కండేయ దేవస్థానంలో రుద్రాభిషేకం, గాయత్రీ హోమం నిర్వహించి, పద్మశాలి భక్తులకు ఉచితంగా యజ్ఞోపవీతం (జంధ్యాలు) వేశారు. అనంతరం స్టాండు మొగ్గంపై చీర నేసుకుంటూ ర్యాలీగా బయలుదేరి డప్పు చప్పుళ్లు, భజన పాటలు, శివసత్తుల నాట్యాల మధ్య మహిళలు బోనాలు తీసుకొని ఊరేగింపుగా వెళ్లి మద్దెలమ్మ అమ్మవారికి బోనం, చీర సమర్పించారు. తదనంతరం సిరిపురం పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో దాతల సహకారంతో అన్నప్రసాద వితరణ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి సంఘం అధ్యక్షులు జెల్లా శ్రీనివాస్, ఉపాధ్యక్షులు పున్న వెంకటేశం, ప్రధాన కార్యదర్శి రాపోలు రమేష్, సహాయ కార్యదర్శి అప్పం సత్యనారాయణ, కోశాధికారి కొంగర సుదర్శన్, కార్యవర్గ సభ్యులు ఐటిపాముల రంగయ్య, గంజి రామకృష్ణ, రాపోలు సత్యనారాయణ, కొంగరి సత్యనారాయణ, మార్కండేయ దేవస్థానం అధ్యక్షుడు రాపోలు విశ్వనాథం, కార్యదర్శి అప్పం శ్రీనివాస్, ఉపసర్పంచ్ మూడు గుడ్ల అనుష రమేష్, చేనేత సహకార సంఘం అధ్యక్షులు రాపోలు షణ్ముఖం, ఉపాధ్యక్షులు భారత మృత్యుంజయ, ప్రధాన కార్యదర్శి అప్పం తిరుమలయ్య, కోశాధికారి పున్న అమరేందర్, మాజీ ఎంపీటీసీలు పున్న వెంకటేశం, బడుగు రమేష్, మాజీ సర్పంచ్ మిర్యాల భాస్కర్, అప్పం లక్ష్మీనర్సయ్య తదితరులు.

# రామన్నపేటలో రాఖీ పౌర్ణమి వేడుకలు

**తొలి అక్షరం/రామన్నపేట ఆగస్టు 28;** రామన్నపేటలో రాఖీ పౌర్ణమిని పురస్కరించుకొని శుక్రవారం పట్టణ పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో స్థానిక పద్మశాలి కాలనీలో గణపతి పూజ, గాయత్రీ మాత పూజ నిర్వహించి పద్మశాలీలకు యజ్ఞోపవీత ధారణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పట్టణ పద్మశాలి సంఘం అధ్యక్షులు రచ్చ యాదగిరి, ప్రధాన కార్యదర్శి కైరంకొండ నాగభూషణ్, ఉపాధ్యక్షులు సురపల్లి యాదగిరి, నాయకులు జెల్ల వెంకటేష్, గంజి అశోక్, వనం అంబదాసు, దొంత సత్తయ్య, దొంత యాదగిరి, చిందం ఉమాకాంతం, చలమల్ల రమేష్, పద్మ బ్రాహ్మణులు కొంగరి నరసింహ, పసునూరి ధనుంజయ, పొట్ట బత్తిని రమేష్, ఏలూరు శీను, గంగుల మురళి, సూరపల్లి చంద్రమోహన్, జగన్, మధు, జెల్లా అశోక్, వనం సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.



# భూక్య వస్త్రం నాయక్‌కు కాంగ్రెస్ నాయకుల నివాళి



**తొలిఅక్షరం/నర్సింహులపేట, ఆగస్టు 28:** నర్సింహులపేట మండలంలోని గ్యామా తండాకు చెందిన సీనియర్ రాజకీయ నాయకుడు భూక్య వస్త్రం నాయక్ అనారోగ్యంతో మృతి చెందడంతో కాంగ్రెస్ నాయకులు ఆయన భౌతికకాయాన్ని సందర్శించి నివాళులర్పించారు.గ్యామా తండా యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు భూక్య లచ్చిరం నాయక్ తాత అయిన వస్త్రం నాయక్ మృతి విషయం తెలుసుకున్న మండల కాంగ్రెస్ సోషల్ మీడియా కన్వీనర్ చిర్ర సతీష్ గౌడ్ తదితర నాయకులు ఆయన నివాసానికి చేరుకుని పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి మనోధైర్యం కల్పించారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. వస్త్రం నాయక్ మృతి తండా ప్రజలకు, కుటుంబ సభ్యులకు తీరని లోటని అన్నారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని, కుటుంబ సభ్యులకు మనోధైర్యం కలగాలని ప్రార్థించారు. ఈ కష్టకాలంలో కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు.కార్యక్రమంలో నవీన్ నాయక్, రామకోటి, జక్కుల ఉప్పలయ్య యాదవ్,ఉప సర్పంచ్ నవీన్ రెడ్డి, షేక్ ఆసియా బేగం, మహబూబ్ పాషా, ప్రతాప్ రెడ్డి, ఉపేందర్ గౌడ్, నాగరాజు, సురేష్, యాకయ్య తదితరులు పాల్గొన్నారు.

# వీరు నాయక్ చిత్రపటానికి నివాళి అర్పించిన యాదవరెడ్డి, మాజీ జెడ్పిటిసి



**తొలిఅక్షరం/నెల్లికుదురు ఆగస్టు 28:** నెల్లికుదురు మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు యాదవ రెడ్డి, నిన్న గూడూరు మండలం రాములు తండా గ్రామంలో మహిళా కమిషన్ సభ్యురాలు నూనావత్ రాదానాయక్, ఆమెభర్త వీరు నాయక్, యొక్క నిన్న ప్రథమ వర్ధంతి సందర్భంగా మాజీ జెడ్పిసి వెంకటేశ్వర్లు మాజీ మండల అధ్యక్షుడు ప్రభాకర్ తో కలిసి వీరు నాయక్, కి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించడం జరిగింది. ఆ కుటుంబ సభ్యులు ఓదార్చి ప్రగడ సానుభూతిని తెలియజేయడం జరిగింది. ఆ కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ ఎల్లవేళలా అండగా ఉంటుందని కాంగ్రెస్ పార్టీ నాయకులు చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో గూడూరు మండల కాంగ్రెస్ నాయకులు కాంగ్రెస్ జిల్లా నాయకులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారానికే ప్రాధాన్యత

- **నందవరం మండల కేంద్రంలో ప్రజల అర్జీలు స్వీకరించిన జిల్లా జాయింట్ కలెక్టర్ నూరుల్ ఖమర్**



**తొలి అక్షరం/కర్నూలు ఆగస్టు 28:-** నియోజకవర్గ ప్రజల సమస్యలను క్షేత్రస్థాయిలో తెలుసుకుని, వాటి సత్వర పరిష్కారానికి చర్యలు చేపట్టే లక్ష్యంతో ప్రభుత్వం నిర్వహిస్తున్న 'ఒక్క నెలఒక నియోజకవర్గంనాలుగు పర్యటనలు' కార్యక్రమంలో భాగంగా శుక్రవారం ఎమ్మిగనూరు నియోజకవర్గంలో నాల్గవ పర్యటన నిర్వహించారు.ఈ సందర్భంగా నందవరం మండల కేంద్రంలోని వెలుగు కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రజా వినతుల స్వీకరణ కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్ నూరుల్ ఖమర్, ఆదోని రెవెన్యూ డివిజనల్ అధికారి అరుణ దేవి, ప్రజల నుంచి వినతిపత్రాలను స్వీకరించారు. మండలంలోని వివిధ గ్రామాల నుంచి పెద్ద సంఖ్యలో హాజరైన ప్రజలు తమ వ్యక్తిగత సమస్యలతో పాటు రెవెన్యూ, తాగునీరు, రహదారులు, విద్యుత్, పారిశుధ్యం, గృహ వసతి, పింఛన్లు, ఇతర మౌలిక సదుపాయాలు మరియు స్థానిక ప్రజా సమస్యలకు సంబంధించిన అర్జీలను అధికారులకు అందజేశారు. ప్రజల నుంచి అందిన ప్రతి వినతిపత్రాన్ని పరిశీలించి, సంబంధిత సమస్యల అర్జీలను ఆయా శాఖలకు పంపించి, సంబంధిత శాఖల అధికారులతో సమన్వయం చేసుకుంటూ నిబంధనలు, ప్రభుత్వ మార్గదర్శకాల మేరకు అర్హత కలిగిన సమస్యల పరిష్కారానికి సత్వర చర్యలు చేపట్టాలని జాయింట్ కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. ప్రజలు తమ సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ పదేపదే తిరగాల్సిన పరిస్థితి లేకుండా, అందిన వినతులపై బాధ్యతాయుతంగా స్పందించి, నిర్ణీత కాలవ్యవధిలో పరిష్కార చర్యలు చేపట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ కామేశ్వర ప్రసాద్, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి వరలక్ష్మి, ల్యాండ్ సర్వే అసిస్టెంట్ డైరెక్టర్ మురళీకృష్ణ, బీసీ వెల్ఫేర్ అధికారి ప్రసూన్న, జిల్లా పౌరసరఫరాల అధికారి రాజా రఘువీర్, జిల్లా రిజిస్టర్ బజారి, పాల్గొన్నారు.

# మాలల హక్కుల కోసం ఉద్యమిస్తా!

**మహబూబాబాద్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్‌గా గుండాల బిక్షం**

**ఏకగ్రీవంగా నియమించిన జాతీయ, రాష్ట్ర నాయకత్వం**





**తొలిఅక్షరం/నర్సింహులపేట, ఆగస్టు 28:** మాలల హక్కులు, సమస్యల పరిష్కారం కోసం నిరంతరం కృషి చేస్తానని మాల మహానాడు మహబూబాబాద్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్‌గా ఏకగ్రీవంగా నియమితులైన గుండాల బిక్షం అన్నారు. నర్సింహులపేట గ్రామానికి చెందిన బిక్షంను జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్‌గా నియమించినట్లు మాల మహానాడు జాతీయ అధ్యక్షుడు జి. చెన్నయ్య, రాష్ట్ర అధ్యక్షుడు బూర్గుల వెంకటేశ్వర్లు శుక్రవారం ప్రకటించారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. మాల మహానాడు నియమ నిబంధనలకు అనుగుణంగా పనిచేస్తూ మాలల హక్కుల పరిరక్షణకు, వారి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని సూచించారు. డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్, దివంగత పి.వి. రావు, కాలేశ్వరం ప్రకాష్ ఆశయాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని, మాల మహానాడు సంఘాన్ని జిల్లాలో మరింత బలోపేతం చేయాలని కోరారు.జిల్లాలోని మాల సామాజిక వర్గాన్ని ఐక్యంగా ముందుకు తీసుకెళ్లడంతో పాటు సంఘ అభివృద్ధి, హక్కుల సాధన కోసం సమన్వయంతో పనిచేయాలని తెలిపారు. మాలల సమస్యలను ఎప్పటికప్పుడు గుర్తించి, వాటి పరిష్కారానికి కృషి చేయాల్సిన బాధ్యత కొత్తగా నియమితులైన జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్‌పై ఉందన్నారు. **బాధ్యతను సమర్థవంతంగా నిర్వహిస్తా** గుండాల బిక్షం మాట్లాడుతూ.. తనపై నమ్మకంతో అప్పగించిన బాధ్యతను సమర్థవంతంగా నిర్వహిస్తానని అన్నారు. మాల కుల సంఘానికి ఎలాంటి లోటుపాట్లు రాకుండా కృషి చేస్తానని తెలిపారు. ఆపదలో ఉన్న వారికి అండగా నిలిచి, వారి సమస్యలను పైస్థాయి నాయకుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానన్నారు.తన నియామకానికి సహకరించిన రాష్ట్ర అధ్యక్షుడు బూర్గుల వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శి దాసరి ప్రకాష్, గుర్రాల లింగయ్య, జిల్లా ఇన్‌చార్జి ప్రశాంత్‌లకు గుండాల బిక్షం ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# మనసులు గెలిచిన నాయకుడు సమ్మన్న...





**నిస్వార్థ సేవకు అర్థం చెప్పిన రాఖీ బంధం..**

**తోబుట్టువులు లేని లోటును తీర్చిన వందలాది మంది ఆడబిడ్డల ఆత్మీయ అనుబంధం!**

**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో సాంబ ఆగస్టు 28:** రాజకీయాలు, అధికారం, పదవులు... ఇవన్నీ తాత్కాలికం. కానీ మనుషుల నడుమ ఉండే ఆప్యాయత, పవిత్రమైన అనుబంధాలే శాశ్వతమని కేసముద్రం మండల కాంగ్రెస్ నూతన అధ్యక్షుడు, సమ్మయ్య గౌడ్ సమ్మి ఫౌండేషన్ అధినేత కేసముద్రం సమ్మయ్య గౌడ్ మరోసారి నిరూపించారు. దేవుడు సొంత రక్తసంబంధమైన అక్క చెల్లెళ్లను ఇవ్వలేదనే చిన్న వెలితి ఆయనలో ఉన్నా... ఊరంతా తన కుటుంబమే అనుకుని, దారిలో ఎదురయ్యే ఏ మహిళనైనా 'అక్కా బాగున్నావా.. చెల్లీ బాగున్నావా' అంటూ కంటికి రెప్పలా ఆప్యాయంగా పలకరించే ఆయన మహోన్నత వ్యక్తిత్వానికి, ఈ ఊరి ఆడపడుచులు అరుదైన నీరాజనం అర్పించారు.రాఖీ పౌర్ణమి వేడుకలకు రెండు రోజుల ముందే సమ్మయ్య గౌడ్ నివాసం ఒక ఆత్మీయ సాగరాన్ని తలపించింది. తమను సొంత అక్కచెల్లెళ్లలా భావించి ఆదరించే నాయకుడికి రాఖీ కట్టి తమ ప్రేమానురాగాలను చాటుకోవడానికి ఏకంగా వందలాది మంది ఆడబిడ్డలు ఒక్కసారిగా ఆయన గృహానికి తరలివచ్చారు. దారిన పోయే పరిచయాన్ని కూడా పవిత్రమైన బంధంగా మలచుకున్న ఒక నాయకుడి ఇంటి ముందర, వందలాది మంది మహిళలు వరుసకట్టి నిల్చున్న ఆ దృశ్యం కేసముద్రం చరిత్రలోనే" న భూతో న భవిష్యత్ "ఘట్టంగా నిలిచిపోయింది.తనపై చూపించిన ఈ అపారమైన ప్రేమను చూసి సమ్మయ్య గౌడ్ తీవ్ర భావోద్వేగానికి లోనయ్యారు. ఒకరా ఇద్దరా... వందల మంది ఆడపడుచులు వచ్చి చేతికి రాఖీలు కడుతుంటే, ఆ పవిత్రమైన బంధానికి ఆయన కళ్ల వెంట ఆనంద భాష్పాలు వరదలా పారాయి. తన ఆనందాన్ని తట్టుకోలేక, రాఖీ కట్టిన ప్రతి ఒక్క ఆడబిడ్డకు సమ్మయ్య గౌడ్ కన్నీళ్లతో పాదాభివందనం చేశారు. ఒక ప్రజాప్రతినిధి, సమాజంలో ఎంతో పేరున్న వ్యక్తి అయి ఉండి కూడా, వినయంతో ఒదిగిపోయి ప్రతీ అక్కాచెల్లి పాదాలను తాకి నమస్కరిస్తుంటే అక్కడున్న ఆడపడుచుల గుండెలు ద్రవించిపోయాయి..సొంత అక్కచెల్లెళ్లు లేరనే బాధ నా జీవితంలో ఎప్పుడూ ఉండేది. కానీ ఈ రోజు నా కళ్లముందు ఉన్న ఇన్ని వందలమంది మంది ఆడబిడ్డలను చూస్తుంటే ఆ భగవంతుడు నాకు లోకంలో ఉన్న ఐశ్వర్యమంతా ఇచ్చాడనిపిస్తోంది. మీరు నాపై చూపించిన ఈ ప్రేమానురాగాలకు నేను జన్మజన్మలకీ రుణపడి ఉంటాను. మీ అన్నగా, తమ్ముడిగా ఏ కష్టం వచ్చినా ప్రతీ ఆడబిడ్డకు ముందువరుసలో అండగా నిలబడతాను. సమ్మి గౌడ్ ఫౌండేషన్ ద్వారా మహిళా సాధికారతకు, పేద అక్కచెల్లెళ్ల విద్య, ఆరోగ్య రక్షణకు నా శ్వాస ఉన్నంత వరకు కృషి చేస్తాను అని చేమర్చిన కళ్ళతో రక్షాబంధన్ కట్టిన ఆడబిడ్డలకు మాటిచ్చారు కాంగ్రెస్ నూతన అధ్యక్షులు సమ్మిగౌడ్ చిలువేరు .."అధికార బలం, ధన బలంతో మనుషులను సంపాదించుకోవడం చాలా సులభం. కానీ ఎలాంటి స్వార్థం లేకుండా వందలాది మంది ఆడపడుచుల ఆశీస్సులు పొంది, వారి గుండెల్లో అన్నగా స్థానం సంపాదించుకోవడం కేవలం సమ్మయ్య గౌడ్ లాంటి మచ్చలేని వ్యక్తిత్వానికే సాధ్యమని స్థానికులు కొనియాడారు. ఈ రక్షాబంధన్ మండలం లో,మానుకోట జిల్లాలో మరొక్కమారు అన్నచెల్లెల బంధానికి అద్దం పట్టిందని స్థానికులు కొనియాడారు.



# క్రీడా ప్రతిభ పురస్కారాలకు రామనపల్లె జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థుల ఎంపిక

**తొలి అక్షరం/చెన్నూరు ఆగస్టు 28:-**కడప జిల్లా క్రీడా ప్రతిభ పురస్కారాలకు రామనపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు క్రీడల్లో ప్రతిభ కనబరిచినందుకు పురస్కారాలు అందుకుంటున్నారు, హాకీ మాంత్రికుడు శ్రీ ద్యాన్ చంద్ గారి పుట్టినరోజు సందర్భంగా జాతీయ క్రీడా దినోత్సవాన్ని ప్రతీ ఏడాది ఆగస్టు 29 న నిర్వహిస్తారు.ఇందులో భాగంగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతీ జిల్లాకు 5 స్కూల్ లను ఎస్ జి ఎఫ్ లో వారి పాఠశాల సాధించిన పాయింట్స్ ఆధారంగా క్రీడా ప్రతిభ పురస్కారాలతో సన్మానిస్తారు. వైస్సార్ కడప జిల్లాలో చెన్నూరు మండలం రామనపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలఎంపిక అయినది.విద్యార్థులు రాష్ట్రస్థాయి జిల్లా స్థాయిలో ఎంపికైన విద్యార్థులకు అవార్డులు అందుకుంటారు, అవార్డుల ప్రధాన ఉత్సవం శనివారం సాయంత్రం మూడు గంటలకు కడప డిఇఓ సభా భవనంలో నిర్వహిస్తారు,ఈ కార్యక్రమానికి రామనపల్లె జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు ఫిజికల్ ఎడ్యుకేషన్ డైరెక్టర్ పి గణేష్ బాబు, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు పి ఉమామహేశ్వరి పాల్గొంటారు.



# డబ్ల్యూటీసీ ఫైనల్ చేరడం కష్టం: హనుమ విహారి



శ్రీలంకతో రెండో టెస్ట్ డ్రా చేసుకున్న టీమిండియా వరల్డ్ టెస్ట్ ఛాంపియన్‌షిప్ ఫైనల్ చేరడం చాలా కష్టమని వెటరన్ బ్యాటర్ హనుమ విహారి అన్నాడు. శ్రీలంకతో రెండో టెస్ట్‌ను భారత్ గెలిచి ఉంటే డబ్ల్యూటీసీ అవకాశాలు ఇంకాస్త మెరుగ్గా ఉండేవని అభిప్రాయపడ్డాడు. కొలంబో వేదికగా జరిగిన రెండో టెస్ట్‌ను టీమిండియా చేజేతులా డ్రా చేసుకున్న సంగతి తెలిసిందే. సోనాల్ దినుషా అజేయ శతకంతో శ్రీలంక ఓటమిని తప్పించుకుంది. ఈ మ్యాచ్ ఫలితంపై తన యూట్యూబ్ ఛానెల్ వేదికగా మాట్లాడిన హనుమ విహారి.. శ్రీలంక పోరాట పటిమను ప్రత్యేకంగా కొనియాడాడు. ఈ సిరీస్‌ను భారత్ గెలిచినా.. శ్రీలంక మనసులను గెలిచిందని చెప్పుకొచ్చాడు. 'అద్భుతమైన పోరాటంతో శ్రీలంక మనుసులను గెలిచింది. సోనాల్ దినుషా అద్భుతంగా బ్యాటిగ్ చేశాడు. తన ఫస్ట్ క్లాస్ అనుభవం చూపించాడు. స్వీప్, రివర్స్ స్వీప్ షాట్స్‌తో భారత బౌలర్లను సమర్థవంతంగా ఎదుర్కొన్నాడు. రెండు మ్యాచ్‌ల్లో మూడు సెంచరీలు చేశాడు. క్వాలిటి బౌలింగ్‌ను ఎలా ఎదుర్కోవాలో అలా ఆడాడు. శ్రీలంక దిగ్గజాలైన కుమార సంగక్కర, మహేళ జయవర్దనే, సనత్ జయసూర్య వంటి దిగ్గజ ఆటగాళ్ల తరహాలో సోనాల్ దినుషా గొప్ప ఆటగాడిగా ఎదుగుతాడు. భారత్ విషయానికి వస్తే.. టాస్ గెలవడం కలిసొచ్చింది. దేవదత్ పడిక్కల్ అద్భుతమైన బ్యాటింగ్‌తో మూడో స్థానాన్ని భర్తీ చేశాడు. ఐపీఎల్, ఫస్ట్ క్లాస్ క్రికెట్ ఫామ్‌ను కొనసాగించాడు. కేఎల్ రాహుల్, రిషభ్ పంత్ కూడా బాగా ఆడారు. ధ్రువ్ జురెల్ కూడా అద్భుతంగా ఆడాడు. టాప్-5లో ఆడే సామర్థ్యం తనకు ఉందని నిరూపించుకున్నాడు. ముఖ్యంగా స్పిన్ బౌలింగ్‌ను బాగా ఆడాడు. శుభ్‌మన్ గిల్ కూడా హాఫ్ సెంచరీతో పర్వాలేదనిపించాడు. యశస్వి జైస్వాల్ వైఫల్యమే ఆందోళనకు గురిచేసే విషయం. అతను మినహా బ్యాటింగ్ ఆర్డర్ మొత్తం అదరగొట్టింది. గత సిరీస్‌లతో పోల్చితో స్పిన్‌ను అద్భుతంగా ఆడింది. బౌలింగ్ విషయానికి వస్తే.. సిరాజ్ కాస్త అలసిపోయినట్లు కనిపించాడు. అతనికి ఈ మ్యాచ్ నుంచి విశ్రాంతి ఇచ్చి గుర్నూర్ బ్రార్‌ను ఆడించాల్సిందేమో. కుల్దీప్ యాదవ్ ఆడించినా బాగుండేది. సారాన్ష్ జైన్ వికెట్లు తీసినా.. అతని బౌలింగ్ శైలి శ్రీలంక పిచ్‌లకు సూటవ్వదు. చాలా స్లోగా బౌలింగ్ చేస్తాడు. దాంతో శ్రీలంక బ్యాటర్లు ఈజీగా స్వీప్ షాట్స్ ఆడారు. మానవ్ సుతార్ మాత్రం అదరగొట్టాడు. జడేజాకు పర్‌ఫెక్ట్ రిప్లేస్‌మెంట్ అతను. ఎలాంటి కండిషన్స్‌లోనైనా బౌలింగ్ చేయగలడు. ప్రసిధ్ కృష్ణ కూడా అద్భుతంగా బౌలింగ్ చేశాడు. ఈ సిరీస్‌ను భారత్ 2-0తో గెలవాల్సింది. ప్రస్తుత పరిస్థితుల్లో భారత్ డబ్ల్యూటీసీ ఫైనల్ చేరడం కష్టం. 2-0తో గెలిస్తే పరిస్థితి మెరుగ్గా ఉండేది. భారత్ ఇంకా 7 మ్యాచ్‌లు ఆడాల్సి ఉండగా.. అందులో 6 గెలవాలి. న్యూజిలాండ్ గడ్డపై టీమిండియా రెండు టెస్ట్‌లు గెలవాలంటే అద్భుతం జరగాలి. ఆస్ట్రేలియాతో సొంతగడ్డపై ఐదు టెస్ట్‌ల్లో విజయం సాధించాలి. ప్రాక్టికల్‌గా ఇది అసాధ్యం.'అని హనుమ విహారి అభిప్రాయపడ్డాడు.

# గంభీర్‌పై మాజీ ఓపెనర్ సదగోపన్ రమేశ్ విమర్శలు



టీమిండియా హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్‌పై మాజీ ఓపెనర్ సదగోపన్ రమేశ్ విమర్శలు గుప్పించాడు. శ్రీలంకతో రెండో టెస్ట్ డ్రా కావడంతో గౌతమ్ గంభీర్ ముఖం చాటేసాడని మండిపడ్డాడు. భారత్‌కు ప్రతికూల ఫలితాలు ఎదురైనప్పుడల్లా గౌతమ్ గంభీర్ మీడియాకు దూరంగా ఉంటాడని, యువ ఆటగాళ్లకు ఆ బాధ్యతలు అప్పగిస్తాడని ఆరోపించాడు. భారత్ విజయం సాధించినప్పుడే మీడియా సమావేశంలో పాల్గొని ప్రగల్భాలు పలుకుతాడని విమర్శించాడు. శ్రీలంకతో తొలి టెస్ట్ విజయానంతరం మీడియాతో మాట్లాడుతూ.. గంభీర్ చేసిన వ్యాఖ్యలను కూడా రమేశ్ తప్పుబట్టాడు. తొలి టెస్ట్ విజయానంతరం గంభీర్ మాట్లాడుతూ.. ప్రస్తుత భారత జట్టు సంధి దశలో ఉందని చెప్పాడు. 'ర్యాంకింగ్స్ ముఖ్యం కాదు. టెస్ట్‌ల్లో టీమిండియా ఏ మాత్రం ఇబ్బంది పడటం లేదు. ఇంగ్లండ్ పర్యటన నుంచి మేం మెరుగైన ప్రదర్శనే చేశాం. హెడ్ కోచ్‌గా నా దృష్టిలో జట్టు పురోగతికి అంతిమ కొలమానం.. ర్యాంకింగ్స్, వ్యక్తిగత ప్రదర్శనల చుట్టూ ఉండే హడావిడి కాదు. జట్టు ట్రోఫీలు గెలవగలదా లేదా అన్నదే ముఖ్యం. ట్రోఫీలు గెలవడమే కోచ్‌గా నా పని. నేను పట్టించుకునేది, నమ్మేది కూడా అదొక్కటే. ఇతరుల అభిప్రాయాలు, ఇష్టాలతో నాకు పనిలేదు.' అని గంభీర్ స్పష్టం చేశాడు. ఈ వ్యాఖ్యలను గుర్తు చేసిన రమేశ్.. ర్యాంకింగ్స్‌లో అగ్రస్థానం సాధించకుండా డబ్ల్యూటీసీ టైటిల్ ఎలా గెలుస్తారని ప్రశ్నించాడు. 'తొలి టెస్ట్ విజయం తర్వాత గంభీర్ మీడియా సమావేశంలో పాల్గొన్నాడు. భారత్ విజయం సాధిస్తేనే అతను మీడియాతో మాట్లాడుతాడనే విషయం అందరికి తెలుసు. ఓడితే ఇతరులను పంపిస్తాడు. ర్యాంకింగ్స్ ముఖ్యం కాదని, టెస్ట్‌లో భారత్ ఇబ్బంది పడటం లేదని అంటాడు. ఇలా ఎలా చెబుతాడు. ర్యాంకింగ్స్‌లో మెరుగైన స్థానంలో ఉంటేనే వరల్డ్ టెస్ట్ ఛాంపియన్‌షిప్ ఫైనల్‌కు అర్హత సాధించగలం. అలాగే రెడ్ బాల్ క్రికెట్‌లో భారత్ తడబడుతోందని యావత్ ప్రపంచానికి తెలుసు. నిద్రపోతున్న వారిని లేపవచ్చు. కానీ నిద్ర నటిస్తున్నవారిని ఎప్పటికీ లేపలేం. వరల్డ్ టెస్ట్ ఛాంపియన్‌షిప్ టైటిల్‌ను భారత్ గెలుస్తుందని నేను అనుకోవడం లేదు. అసలు ఫైనల్ చేరుతుందనే గ్యారెంటీ కూడా నాకు లేదు.'అని సదగోపన్ రమేశ్ విమర్శించాడు. డబ్ల్యూటీసీ 2027 సైకిల్‌లో భారత్ ఇంకా 7 టెస్ట్‌లు ఆడాలి. ఇందులో భారత్ కనీసం 7 లేదా 6 మ్యాచ్‌లు గెలవాలి. ఒక్క మ్యాచ్‌లో కూడా ఓడిపోవద్దు. అప్పుడే భారత్ డబ్ల్యూటీసీ ఫైనల్ చేరగలదు. భారత్ తమ తదుపరి టెస్ట్ సిరీస్‌లను న్యూజిలాండ్, ఆస్ట్రేలియాతో ఆడనుంది. న్యూజిలాండ్ పర్యటనలో రెండు టెస్ట్‌లు, సొంతగడ్డపై ఆస్ట్రేలియాతో 5 టెస్ట్‌లు ఆడాల్సి ఉంది.

# కోహ్లీ ఆడి ఉంటే ఫలితం మరోలా ఉండేది

## మాజీ క్రికెటర్ మహమ్మద్ కైఫ్ సూచన

శ్రీలంకతో రెండో టెస్ట్‌లో టీమిండియా స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీ ఆడి ఉంటే ఫలితం మరోలా ఉండేదని మాజీ క్రికెటర్ మహమ్మద్ కైఫ్ అన్నాడు. కోహ్లీ తన దూకుడైన స్వభావంతో ఆటగాళ్లను ఉత్తేజరిచేవాడని తెలిపాడు. కొలంబో వేదికగా గురువారం ముగిసిన రెండో టెస్ట్‌లో సోనాల్ దినుషా అజేయ శతకంతో శ్రీలంక ఓటమి నుంచి గట్టెక్కిన సంగతి తెలిసిందే. సునాయసంగా గెలవాల్సిన ఈ మ్యాచ్‌ను భారత్ చేజేతులా డ్రా చేసుకుంది. ఆఖరి రోజు ఆటలో నలుగురు బ్యాటర్లను ఔట్ చేయలేక మూల్యం చెల్లించుకుంది. ఈ మ్యాచ్ ఫలితంపై తన యూట్యూబ్ ఛానెల్ వేదికగా మాట్లాడిన కైఫ్.. కోహ్లీ ఉండి ఉంటే అతను అరుస్తూ ఆటగాళ్లను అప్రమత్తం చేసేవాడని చెప్పుకొచ్చాడు.'టెస్ట్ క్రికెట్ ఆడటం అందరికీ చాయ్ తాగినంత ఈజీ కాదు బాస్. ఇది చాలా సుదీర్ఘమైన ఆట. ఈ ఫార్మాట్‌లో నిరంతరం బౌలింగ్ చేస్తూనే ఉండాలి. ఒకవేళ ఈ మ్యాచ్ విరాట్ కోహ్లీ ఆడి ఉంటే.. అతను నిరంతరం అరుస్తూ జట్టును అప్రమత్తంగా ఉంచేవాడని నాకు అనిపించింది. కొన్ని సందర్భాల్లో మనం 'బౌలింగ్ చేస్తూ ఉంటే చాలు.. అదే జరుగుతుంది. బంతి చాలా టర్న్ అవుతోంది. దానంతట అదే వికెట్ పడుతుందిలే' అని అనుకుంటూ మ్యాచ్‌ను తేలిగ్గా తీసుకున్నామేమో అనిపించింది. భారత్ స్వయంగా సృష్టించుకున్న అవకాశాలు చాలా తక్కువ. మన ఆటగాళ్ల ఎనర్జీ లెవెల్స్ కూడా చాలా తక్కువగా కనిపించాయి. అందుకే విరాట్ కోహ్లీ ఈ మ్యాచ్ ఆడి ఉంటే ఫలితం మరోలా ఉండేదని నేను అనుకుంటున్నా. ఎందుకంటే అతను 'కమాన్ సర్ఫరాజ్, కమాన్ జైస్వాల్' అంటూ ప్రతి ఒక్కరిలో ఉత్సాహాన్ని నింపేవాడు. అలాగే సోనాల్ దినూషాను కూడా వదిలేవాడు కాదు. తన స్లెడ్జింగ్‌తో రెచ్చగొట్టేవాడు. కానీ భారత్ ఆటగాళ్లు లాహిరు కుమారతో ఘర్షణకు దిగారు.'అని కైఫ్ అసహనం వ్యక్తం చేశాడు. సోనాల్ దినూషాను డీకోడ్ చేయడంలో భారత జట్టు పూర్తిగా విఫలమైందని కైఫ్ మండిపడ్డాడు. కవర్ డ్రైవ్ ఆడటంలో అతనికి ఇబ్బంది ఉన్నా.. ఆ దిశగా టీమిండియా బౌలింగ్ వ్యూహాలు కనిపించలేదన్నాడు. 'ప్రతీ బ్యాటర్‌కు ఏదో ఒక లోపం ఉంటుంది. ఆ లోపాన్ని కనుగొనడంలో భారత్ విఫలమైంది. నేను కేవలం శుభ్‌మన్ గిల్‌ను మాత్రమే నిందించడం లేదు. సోనాల్ దినుషా బలహీనతను పసిగట్టడంలో బౌలింగ్ విభాగంతో పాటు కోచింగ్ సిబ్బంది దారుణంగా విఫలమైంది. అతనికి ఒక్క డ్రైవ్ షాట్ బాల్ కూడా వేయలేదు. తొలి ఇన్నింగ్స్‌లో సెంచరీ తర్వాత డ్రైవ్ బాల్‌తోనే సోనాల్ దినూషాను సారాన్ష్ జైన్ ఔట్ చేశాడు. కానీ ఈ విషయాన్ని భారత బౌలర్లు మరిచిపోయారు. మహమ్మద్ సిరాజ్ ఫుల్ బాల్ వేసినా అతను తెలివిగా వదిలేసాడు. అతను షాట్లు ఆడటానికి ఏ మాత్రం ఇష్టపడలేదు. దినూషాను లైట్ తీసుకోవడంతోనే విజయం చేజారింది'అని కైఫ్ చెప్పుకొచ్చాడు.




# జపాన్ ఏర్పాట్లపై బీసీసీఐ తీవ్ర అసంతృప్తి




జపాన్ లోని ఐచి నగోయా వేదికగా సెప్టెంబర్ 19 నుంచి ప్రారంభం కానున్న ఏషియన్ గేమ్స్ క్రికెట్ ఈవెంట్ కు సంబంధించి భారత క్రికెట్ నియంత్రణ మండలి (బీసీసీఐ) కీలక నిర్ణయం తీసుకునే దిశగా అడుగులు వేస్తోంది. అక్కడ క్రికెటర్ల కోసం చేసిన ఏర్పాట్లు, హోటల్ వసతులపై బీసీసీఐతో పాటు ఏషియన్ క్రికెట్ కౌన్సిల్ (ఏసీసీ)లో తీవ్ర అసంతృప్తి నెలకొంది. పరిస్థితులను సమీక్షించడానికి ఒక అబ్జర్వర్‌ను జపాన్ కు పంపాలని బోర్డు భావిస్తోంది. ఒకవేళ వసతులు ఏమాత్రం సరిగ్గా లేవని తేలితే ప్రధాన జట్టుకు బదులుగా 'బి' టీమ్ ను అక్కడికి పంపే అంశాన్ని బోర్డు పరిశీలిస్తోందని తెలుస్తోంది. జపాన్ లో క్రీడాకారులకు కల్పిస్తున్న సౌకర్యాలపై బీసీసీఐ వర్గాలు అన్ హేపీగా ఉన్నాయి. "ఏసీసీ సమావేశంలో జపాన్ ఒలింపిక్స్ నిర్వాహకులకు మా అభ్యంతరాలను తెలిపాం. క్రికెటర్ల కోసం డ్రెస్సింగ్ రూమ్ లను టెంట్లలో ఏర్పాటు చేశారు. పైగా వాష్ రూమ్స్ ఆ టెంట్ల నుంచి దాదాపు 500 మీటర్ల దూరంలో ఉన్నాయి. ఆటగాళ్లకు కేటాయించిన హోటల్ గదులు కూడా చాలా చిన్నవిగా ఉన్నాయి" అని బోర్డు ప్రతినిధి తెలిపాడు. అబ్జర్వర్ ఇచ్చే గ్రౌండ్ రిపోర్ట్ ఆధారంగా తుది నిర్ణయం తీసుకోనున్నారు. మహిళల క్రికెట్ ఈవెంట్ సెప్టెంబర్ 17 నుంచి 22 వరకు, పురుషుల విభాగం మ్యాచ్ లు సెప్టెంబర్ 24 నుంచి అక్టోబర్ 3 వరకు నిర్వహిస్తారు. చైనాలో చివరిసారిగా జరిగిన ఏషియన్ గేమ్స్ లో గోల్డ్ మెడల్ గెలిచిన ఇండియా, ఈసారి కూడా టైటిల్ నిలబెట్టుకోవడానికి శ్రేయస్ అయ్యర్ కెప్టెన్సీలో బలమైన స్క్వాడ్ ను ప్రకటించింది. ఈ జట్టులో వైస్ కెప్టెన్ గా తిలక్ వర్మ ఉండగా, సంజూ శాంసన్, అభిషేక్ శర్మ, ఇషాన్ కిషన్, శివమ్ దూబే, వైభవ్ సూర్యవంశీ, అక్షర్ పటేల్, వాషింగ్టన్ సుందర్, నితీష్ కుమార్ రెడ్డి, వరుణ్ చక్రవర్తి, రవి బిష్ణోయ్, హర్షిత్ రాణా, స్టార్ పేసర్లు జస్ప్రీత్ బుమ్రా, అర్ష్‌దీప్ సింగ్ ఆడతారు. మహిళల విభాగానికి కెప్టెన్ గా హర్మన్‌ప్రీత్ కౌర్, వైస్ కెప్టెన్ గా స్మృతి మంధాన వ్యవహరిస్తున్నారు.

# టీమిండియాపై మహమ్మద్ కైఫ్ ఆగ్రహం

శ్రీలంకతో రెండో టెస్ట్‌ను డ్రా చేసుకున్న టీమిండియాపై మాజీ క్రికెటర్ మహమ్మద్ కైఫ్ ఆగ్రహం వ్యక్తం చేశాడు. భారత్ విజయానికి అడ్డుగా నిలిచిన సోనాల్ దినుషా బలహీనతను పసిగట్టడంలో జట్టు మొత్తం విఫలమైందని మండిపడ్డాడు. ఇదేం కబ్ల్ మ్యాచ్ కాదని, డేటా అనలిస్ట్, కోచ్‌లు ఏ చేస్తున్నారని ప్రశ్నించాడు. సోనాల్ దినుషాను ఔట్ చేసే విషయంలో కోచ్‌గా గంభీర్.. కెప్టెన్‌గా శుభ్‌మన్ గిల్ విఫలమయ్యారని అభిప్రాయపడ్డాడు. కొలంబో వేదికగా గురువారం ముగిసిన రెండో టెస్ట్‌లో సోనాల్ దినుషా అజేయ శతకంతో శ్రీలంక ఓటమి నుంచి గట్టెక్కింది. మరోవైపు సునాయసంగా గెలవాల్సిన ఈ మ్యాచ్‌ను భారత్ చేజేతులా చేజార్చుకుంది. ఆఖరి రోజు ఆటలో నలుగురు బ్యాటర్లను ఔట్ చేయలేక మూల్యం చెల్లించుకుంది. ఈ మ్యాచ్ ఫలితంపై అధికారిక బ్రాడ్‌కాస్టర్ సోనీ టీవీ షోలో మాట్లాడిన కైఫ్.. గిల్‌సేనపై ఘాటు విమర్శలు చేశాడు. 'ప్రతీ బ్యాటర్‌కు ఏదో ఒక లోపం ఉంటుంది. ఆ లోపాన్ని కనుగొనడంలో భారత్ విఫలమైంది. నేను కేవలం శుభ్‌మన్ గిల్‌ను మాత్రమే నిందించడం లేదు. సోనాల్ దినుషా బలహీనతను పసిగట్టడంలో బౌలింగ్ విభాగంతో పాటు కోచింగ్ సిబ్బంది దారుణంగా విఫలమైంది. అతను గాలే టెస్ట్‌లోనే సెంచరీ చేశాడు. కాబట్టి అతన్ని ఔట్ చేసేందుకు పకడ్బందీ ప్రణాళికల గురించి చర్చ చేయాలి కదా? ఈ టెస్ట్‌లో వ్యూహాత్మకంగా టీమిండియా బలహీనంగా కనిపించింది. అటాకింగ్ ఫీల్డ్ సెటప్ చేయలేదు. ఫీల్డింగ్‌ను ఓపెన్‌గా పెట్టారు. ఒక్క డ్రైవ్ షాట్ బాల్ కూడా వేయలేదు. తొలి ఇన్నింగ్స్‌లో సెంచరీ తర్వాత డ్రైవ్ బాల్‌తోనే సోనాల్ దినూషాను సారాన్ష్ జైన్ ఔట్ చేశాడు. కానీ ఈ విషయాన్ని భారత బౌలర్లు మరిచిపోయారు. మహమ్మద్ సిరాజ్ ఫుల్ బాల్ వేసినా అతను తెలివిగా వదిలేసాడు. అతను షాట్లు ఆడటానికి ఏ మాత్రం ఇష్టపడలేదు. ఇక ఇదేం క్లబ్ మ్యాచ్ కాదు. ఇంటర్నేషనల్ గేమ్. జట్టులో ఒక వీడియో అనలిస్ట్, డేటా ఎక్స్‌పర్ట్, ఆరు నుంచి ఏడుగురు కోచ్‌లు ఉన్నారు. సోనాల్ దినూషాను ఔట్ చేసే ప్రణాళికలు రచించకుండా వీరంతా ఏం చేస్తున్నారు.. భారత యువ బౌలర్లకు ఇలాంటి పిచ్‌పై ఆడిన అనుభవం లేదు. టెస్ట్‌ల్లో వారు ఐదో రోజు ఎక్కువగా బౌలింగ్ చేయలేదు. ఎందుకంటే టెస్ట్ మ్యాచ్‌లు ఇంత సుదీర్ఘంగా ఎక్కువగా జరగవు. దాంతోనే ఏం చేయాలో భారత బౌలర్లకు అర్థం కాలేదు. అంతేకాకుండా సోనాల్ దినుషాను భారత జట్టు పెద్దగా పట్టించుకోలేదనే విషయం అర్థమవుతుంది.




రెండో మ్యాచ్‌లోనూ అదే పొరపాటు చేశారు. రెండో టెస్ట్‌లో అతను ఒక్క కవర్ డ్రైవ్ బౌండరీ సాధించలేదు. పుల్, స్వీప్, రివర్స్ స్వీప్ షాట్స్ మాత్రమే ఆడాడు.

కానీ ఒక్క కవర్ డ్రైవ్ షాట్ ఆడలేదు. అతను ఆ షాట్ ఆడేలా భారత బౌలర్లు కూడా బంతులు వేయలేదు. షార్ట్ పిచ్ బాల్స్ వేసి పరుగులు సమర్పించుకున్నారు.'అని మహమ్మద్ కైఫ్ అసహనం వ్యక్తం చేశాడు.

# దూసుకుపోతున్న ఇరుముడి

## గ్రామీణ ప్రాంతాల్లో భారీగా టిక్కెట్ల అమ్మకం




మాస్ మహారాజా రవితేజ నటించిన యాక్షన్ ఎంటర్‌టైనర్ 'ఇరుముడి' బాక్సాఫీస్ వద్ద దూసుకుపోతూ మరో అరుదైన ఘనతను తన ఖాతాలో వేసుకుంది. విడుదలైనప్పటి నుంచి వరుసగా రికార్డులు సృష్టిస్తున్న ఈ చిత్రం తాజాగా ఆన్‌లైన్ టికెట్ విక్రయాల్లో సరికొత్త మైలురాయిని చేరుకుంది. ప్రముఖ టికెటింగ్ ఎ÷--లాట్‌ఫార్మ్‌లైన బుక్‌మైషో, డిస్ట్రిక్ట్ యాప్స ద్వారానే 'ఇరుముడి'కి 55 లక్షలకు పైగా టికెట్లు అమ్ముడయ్యాయి. ఒక ప్రాంతీయ చిత్రానికి ఈ స్థాయిలో టికెట్ సేల్స్ నమోదు కావడం ట్రేడ్ వర్గాల్లో హాట్ టాపిక్‌గా మారింది.రవితేజ మాస్ అప్పీల్, ఎమోషనల్ డ్రామా, యాక్షన్ ఎపిసోడ్స్ ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకుంటుండటంతో థియేటర్లలో ప్రేక్షకుల రద్దీ కొనసాగుతోంది. ఫ్యామిలీ ఆడియన్స్ నుంచి మాస్ ప్రేక్షకుల వరకు అన్ని వర్గాల నుంచి మంచి ఆదరణ లభిస్తుండటంతో సినిమా కలెక్షన్ల పరంగా కూడా దూసుకుపోతోంది. బాక్సాఫీస్ వద్ద ఇప్పటికే బ్లాక్‌బస్టర్‌గా నిలిచిన 'ఇరుముడి' ఇప్పుడు టికెట్ విక్రయాల్లోనూ తన సత్తా చాటుతూ కొత్త రికార్డులను లక్ష్యంగా పెట్టుకుంది. ప్రస్తుతం చిత్రానికి ఉన్న జోరు చూస్తుంటే రాబోయే రోజుల్లో మరిన్ని మైలురాళ్లు అందుకోవడం ఖాయమనే అభిప్రాయం ట్రేడ్ వర్గాల్లో వ్యక్తమవుతోంది.



# 'మహిళలను ఇలా చూపిస్తారా'..

## 'టాక్సిక్'పై అన్నామలై ఫైర్

యశ్ నటించిన 'టాక్సిక్' సినిమాలో మహిళలను అతిగా లైంగికంగా చూపించారని బీజేపీ మాజీ నేత కె. అన్నామలై తీవ్రంగా విమర్శించారు. ఇలాంటి చిత్రాలకు 'సెంట్రల్ బోర్డ్ ఆఫ్ ఫిల్మ్ సర్టిఫికేషన్' (సీబీఎఫ్‌సీ) ఎలా అనుమతి ఇచ్చిందని ప్రశ్నించారు. సినిమాల్లో చూపించే సన్నివేశాల విషయంలో సెన్సార్ నిబంధనలను మరింత కఠినతరం చేయాలని అన్నారు.మహిళలను ఒకే కోణంలో చూపించే సినిమాలు పిల్లలపై తీవ్ర ప్రభావం చూపుతాయని అన్నామలై ఆందోళన వ్యక్తం చేశారు. మహిళల భద్రతపై సమాజంలో అవగాహన కల్పిస్తున్న సమయంలో ఇలాంటి చిత్రాలకు అనుమతి ఇవ్వడం సరికాదన్నారు. మహిళలకు సంబంధించిన అంశాలపై జరుగుతున్న కృషిని ఇలాంటి సినిమాల చిత్రీకరణ దెబ్బతీస్తుందని వ్యాఖ్యానించారు.'టాక్సిక్' విడుదలైన తొలి రోజే రూ.104 కోట్ల వసూళ్లు సాధించిందని అన్నామలై పేర్కొన్నారు. పెద్ద హీరోలు నటించిన సినిమాల విషయంలోనూ సెన్సార్ బోర్డు గట్టి నిర్ణయాలు తీసుకోవాలని సూచించారు.కాగా, సినిమాపై వస్తున్న విమర్శలను హీరో యశ్ తిప్పికొట్టారు. దర్శకురాలు గీతూ మోహన్‌దాస్‌ను సమర్థించారు. ట్రైలర్ చూసి సినిమాపై అభిప్రాయానికి రావద్దని కోరారు. సినిమాలో మహిళలకు బలమైన గొంతు ఉందని చెప్పారు. అమ్మాయిలు థియేటర్లకు వెళ్లి సినిమా చూడాలని పిలుపునిచ్చారు.'టాక్సిక్' గ్యాంగ్‌స్టర్ నేపథ్యంలో తెరకెక్కింది. యశ్ ద్విపాత్రాభినయం చేసిన ఈ చిత్రంలో నయనతార, తారా సుతారియా, కియారా అద్వానీ, హ్యూమా ఖురేషీ, రుక్మిణి వసంత్ కీలక పాత్రల్లో నటించారు

# నేడు కింగ్ 100 టైటిల్ గ్లింప్స్ విడుదలకు సిద్ధం



టాలీవుడ్ కింగ్ అక్కినేని నాగార్జున పుట్టినరోజు సందర్భంగా ఆయన కెరీర్‌లో వందో మైలురాయిగా నిలుస్తున్న ప్రతిష్టాత్మక 'కింగ్ 100' సినిమాకు సంబంధించిన అదిరిపోయే అప్‌డేట్ వచ్చేసింది. యువ దర్శకుడు రా. కార్తీక్ దర్శకత్వంలో అన్నపూర్ణ స్టూడియోస్ బ్యానర్‌పై ఈ చిత్రం అత్యంత ప్రతిష్టాత్మకంగా తెరకెక్కుతోంది. ఇక ఈ ప్రాజెక్ట్‌కు రాక్‌స్టార్ దేవి శ్రీ ప్రసాద్ సంగీతం అందిస్తున్నారు. నాగార్జున పుట్టినరోజు కానుకగా ఆగస్టు 29 ఉదయం 9 గంటలకు 'కింగ్ 100' సినిమాకు సంబంధించిన టైటిల్ గ్లింప్స్ విడుదల చేయనున్నట్లు మేకర్స్ అధికారికంగా ప్రకటించారు. ఫాస్టెన్ యువర్ సీట్‌బెల్ట్స్ రేపటి నుంచి కింగ్ ఆధిపత్యం మొదలవ్వబోతోంది అంటూ చిత్ర యూనిట్ సోషల్ మీడియాలో పంచుకున్న ఈ అనౌన్స్‌మెంట్ ప్రస్తుతం అక్కినేని అభిమానుల్లో భారీ అంచనాలను పెంచుతూ సోషల్ మీడియాలో ట్రెండ్ అవుతోంది.




# శర్వానంద్ 'భోగి'లో ఐదుగురు అక్కాచెల్లెళ్లు..

## రాఖీ రోజున సర్‌ప్రైజ్ ఇచ్చిన డైరెక్టర్!

శర్వానంద్ హీరోగా దర్శకుడు సంపత్ నంది తెరకెక్కిస్తున్న యాక్షన్ ఎంటర్‌టైనర్ 'భోగి'పై ఆసక్తి మరింత పెరుగుతోంది. రాఖీ పండుగ సందర్భంగా సినిమాలో శర్వానంద్ పోషిస్తున్న గంగ పాత్రకు ఐదుగురు అక్కాచెల్లెళ్లు ఉన్నారని దర్శకుడు వెల్లడించారు.ఐదుగురు సోదరీమణులతో గంగ ఉన్న పోస్టర్‌ను సోషల్ మీడియాలో షేర్ చేసిన సంపత్ నంది.. వారిని 'భోగి'కి ఆత్మలాంటి పాత్రలుగా అభివర్ణించారు. "ఫైవ్ సిస్టర్స్.. వన్ వరల్డ్.. వన్ హార్ట్‌బీట్" అంటూ రాఖీ శుభాకాంక్షలు తెలిపారు.ఇటీవలే సినిమాకు మరో కొత్త పాటను రికార్డ్ చేసినట్లు సంపత్ నంది వెల్లడించారు. ఆస్కార్ అవార్డు విజేత చంద్రబోస్ సాహిత్యం, భీమ్స్ సిసిరోలియో సంగీతంతో రూపొందిన ఈ పాటను 'టైమ్‌లెస్ జెమ్'గా దర్శకుడు పేర్కొన్నారు.'భోగి' కోసం ఇప్పటికే భారీ యాక్షన్ సన్నివేశాలను చిత్రీకరిస్తున్నారు. జులైలో 22 రోజుల పాటు వరుసగా క్లైమాక్స్ షూటింగ్ నిర్వహించారు. భారీ సెట్‌లో చిత్రీకరించిన ఈ సన్నివేశంలో 800 మందికి పైగా జూనియర్ ఆర్టిస్టులు పాల్గొన్నట్లు చిత్రబృందం తెలిపింది.యాక్షన్ కొరియోగ్రఫీని దిలీప్ సుబ్బరాయన్ రూపొందించారు. గంగ పాత్ర కోసం శర్వానంద్ రోజూ రెండున్నర గంటలకు పైగా మేకప్ వేసుకోవడంతో పాటు, షూటింగ్ పూర్తయ్యాక దాదాపు గంట సమయం మేకప్ తొలగించుకోవడానికి పట్టేదని సమాచారం.ఈ సినిమాలో అనుపమ పరమేశ్వరన్, డింపుల్ హయాతి కథానాయికలుగా నటిస్తున్నారు. అనుపమ.. కందుల సులోచన రాణి పాత్రలో, డింపుల్.. మందారం పాత్రలో కనిపించనున్నారు.

# 18న వస్తోన్న అనుమాన పక్షి




డిజె టిల్లు'తో సెన్సేషనల్ డెబ్యూను అందుకున్న దర్శకుడు విమల్ కృష్ణ రెండో సినిమా 'అనుమాన పక్షి'. రాగ్ మయూర్ హీరోగా ఈ సినిమాను రాజీవ్ చిలక, రాజేశ్ జగ్తియాని, హీరాచంద్ దండ్ నిర్మించారు. తొలి చిత్రం తరహాలోనే ఈ సినిమానూ యునిక్ కామెడీ ఎంటర్ టైనర్ గా విమల్ కృష్ణ తెరకెక్కించారు.తమ 'అనుమాన పక్షి' చిత్రం సెప్టెంబర్ 18న థియేటర్లలోకి రానుందని చిత్ర నిర్మాతలు అధికారికంగా ప్రకటించారు. ఈ సందర్భంగా విడుదల తేదీని తెలియజేస్తూ ఓ ఆసక్తికరమైన పోస్టర్‌ను విడుదల చేశారు. సినిమా విభిన్నమైన టోన్‌తో పాటు హీరో విచిత్రమైన ఆలోచనా విధానాన్ని ఈ పోస్టర్ ప్రజెంట్ చేస్తోంది. రాగ్ మయూర్ సంప్రదాయ దుస్తుల్లో చేతిలో రైఫిల్ పట్టుకుని కనిపిస్తున్నారు. ఆయన పక్కనే ఉన్న బ్లాక్‌బోర్డుపై 'డౌట్స్ అండర్ ఇన్వెస్టిగేషన్' అనే టైటిల్‌తో జీవితం, విధి, కర్మ, దేవుడి ఎ÷--లానింగ్స్ కు సంబంధించిన ఆసక్తికరమైన ప్రశ్నలను పొందుపరిచారు. 'ఒన్ బోయ్. బిలియన్ థాట్స్, జీరో చిల్' అనే ట్యాగ్‌లైన్ ఆయన పాత్రలోని ఆలోచనా విధానాన్ని మరింత ఆసక్తికరంగా తెలియజేస్తోంది.

--------

# రేస్-4 కు అమీర్ గ్రీన్ సిగ్నల్



బాలీవుడ్ స్టార్ హీరో ఆమిర్ ఖాన్ చాలా రోజుల తర్వాత కొత్త ప్రాజెక్ట్‌కు గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్లు సమాచారం. ప్రముఖ యాక్షన్ ఫ్రాంచైజీ 'రేస్' నాలుగో భాగంలో ఆయన నటించనున్నట్లు బాలీవుడ్ వర్గాల్లో పెద్ద ఎత్తున చర్చ జరుగుతోంది. 'రేస్ 4' స్క్రిప్ట్ ఆమిర్ ఖాన్‌కు బాగా నచ్చడంతో ఆయన ఈ ప్రాజెక్ట్‌ను చేయడానికి నిర్ణయించుకున్నట్లు తెలుస్తోంది. అంతేకాకుండా, ఈ చిత్రానికి దర్శకత్వం వహించే బాధ్యతలను ప్రముఖ దర్శకుడు విజయ్ కృష్ణ ఆచార్యకు అప్పగించినట్లు సమాచారం. గతంలో ఆమిర్ ఖాన్, విజయ్ కృష్ణ ఆచర్య కాంబినేషన్‌లో వచ్చిన 'ధూమ్ 3' సినిమా భారీ విజయం సాధించిన విషయం తెలిసిందే. దీంతో ఈ ప్రాజెక్ట్‌ను విజయ్‌కి ఇవ్వబోతున్నట్లు సమాచారం. కాగా.. త్వరలోనే దీనికి సంబంధించిన అధికారిక ప్రకటన వెలువడే అవకాశం ఉంది.

--------

# మిత్రుడు నారాయణరావు పార్థివదేహానికి నివాళి అర్పించిన చిరంజీవి..



రచయిత, నటుడు, తన మిత్రుడు జీవీ నారాయణరావు భౌతికకాయానికి మెగాస్టార్ చిరంజీవి నివాళులర్పించారు. ఆయన పార్థివ దేహానికి పూలమాల వేసి అంజలి ఘటించిన చిరంజీవి... అనంతరం నారాయణరావు కుటుంబ సభ్యులను పరామర్శించి సానుభూతిని తెలిపారు. తన ఆప్తమిత్రుడితో ఉన్న దశాబ్దాల సుదీర్ఘ అనుబంధాన్ని, చివరి జ్ఞాపకాలను ఈ సందర్భంగా గుర్తుచేసుకుంటూ తీవ్ర భావోద్వేగానికి లోనయ్యారు.1977 నుంచి తమ ఇద్దరి మధ్య పరిచయం ఉందని, ఫిల్మ్ ఇన్‌స్టిట్యూట్‌లో శిక్షణ పొందుతున్న సమయంలో నారాయణరావు తమకు సీనియర్ విద్యార్థిగా ఉండే వారని చిరంజీవి తెలిపారు. అప్పట్లోనే ఆయన తన నటనా అనుభవాలను తమతో పంచుకుంటూ ఎంతో చొరవగా ఉండేవారని చెప్పారు. ఆ తర్వాత ఇండస్ట్రీలోకి అడుగుపెట్టి ఎవరి సినిమాల్లో వారు బిజీ అయిపోయామని తెలిపారు. తన కొన్ని చిత్రాల్లోనూ నారాయణరావు కీలక పాత్రలు పోషించారని గుర్తుచేశారు. ఆ తర్వాత వ్యక్తిగత, వృత్తిపరమైన బాధ్యతల వల్ల ఇద్దరి మధ్య కొంత గ్యాప్ వచ్చినట్లు పేర్కొన్నారు.
నారాయణరావుతో తనకు జరిగిన చివరి కలయిక గురించి చెబుతూ చిరంజీవి మరింత భావోద్వేగానికి గురయ్యారు. కేవలం పది రోజుల క్రితమే తాము నటించిన 'మంచుపల్లకి' చిత్రాన్ని మళ్లీ చూశానని తెలిపారు. ఆ సినిమా స్ఫూర్తితోనే ఐదుగురు కొత్తవారితో ఒక కొత్త కథను రాసుకున్నానని నారాయణరావు తనతో చెప్పారని వెల్లడించారు.



# అమ్మానాన్నల కష్టం చూశా.. అందుకే సినిమాల్లోకి : అనంతిక

'మ్యాడ్' చిత్రంతో తెలుగు ప్రేక్షకులకు పరిచయమై, '8 వసంతాలు' సినిమాతో యువతకు మరింత చేరువైన నటి అనంతిక సనిల్‌కుమార్. ప్రస్తుతం ఆమె నటించిన 'రోమాంచకం' చిత్రం విడుదలకు సిద్ధమవుతోంది. సెప్టెంబర్ 3న విడుదల కానున్న ఈ సినిమా ప్రమోషన్లలో భాగంగా అనంతిక తాజాగా ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా తన కుటుంబ నేపథ్యం, కెరీర్‌లో ఎదుర్కొన్న సవాళ్ల గురించి పలు ఆసక్తికర విషయాలను పంచుకున్నారు.
చిన్నప్పటి నుంచి తనకు కళలంటే ఎంతో ఇష్టమని, ఆరో తరగతి నుంచే నృత్య ప్రదర్శనల్లో పాల్గొనేదాన్నని అనంతిక తెలిపారు. "ఒక ప్రదర్శన ఇవ్వాలంటే ఎంతో ఖర్చయ్యేది. మా కుటుంబం ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నప్పటికీ, అమ్మానాన్నలు నన్ను ఎప్పుడూ నిరుత్సాహపరచలేదు. అప్పులు చేసి మరీ నన్ను ఈవెంట్లకు పంపించేవారు. ఆ కష్టాలను నేను ప్రత్యక్షంగా చూశాను, ఆ బాధేంటో నాకు తెలుసు. వారిని గొప్పగా చూసుకోవాలనే లక్ష్యంతోనే చిత్ర పరిశ్రమలోకి వచ్చాను" అని ఆమె వివరించారు.
కెరీర్ ప్రారంభంలో తన రూపం కారణంగా కొన్ని భారీ ప్రాజెక్టులను వదులుకోవాల్సి వచ్చిందని అనంతిక పేర్కొన్నారు. "ఫొటోలు చూసి చిన్నపిల్లలా కనిపిస్తున్నావంటూ తిరస్కరించేవారు. నా లుక్స్ వల్లే నాని గారి 'ది ప్యారడైజ్' సినిమాలో అవకాశం కోల్పోయాను. అవకాశాలు చేజారినప్పుడు బాధ కలిగినా, ఏది జరిగినా సానుకూలంగా ముందుకు సాగడమే నా నైజం. 'రోమాంచకం' తప్పకుండా విజయం సాధిస్తుందనే నమ్మకం ఉంది. మనకు రాసిపెట్టింది ఖచ్చితంగా దక్కుతుంది" అని ఆమె ధీమా వ్యక్తం చేశారు.